www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 2 సంచిక -246 మంగళవారం 19 నవంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# సవాల్ చేస్తున్నా కమిటీని పంపండి!

- పుణేలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- మా గ్యారంటీలు కచ్చితం..
- మీలా విఫల హామీలు కాదు
- కేంద్ర మంత్రి, అధికారి ఆధ్వర్యంలో కమిటీని పంపండి
- మా హామీల అమలు వివరాలన్నీ అందజేస్తా..
- ఏదైనా తప్పు ఉంటే క్షమాపణలు చెప్తా..



ముంబై: నవంబర్ 18ప్రజావినికిడి : పదకొండేళ్ల పాలన తర్వాత కూడా ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక్క విజయగాథ లేదని సీఎం రేవంత్ విమర్శించారు. వారికి చెప్పుకోవడానికి ఏమీ లేకనే తెలంగాణ, కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్‌లలోని కాంగ్రెస్ ప్రభుత్వాలపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేసిన రేవంత్ సోమవారం పుణెలో మీడియాతో మాట్లాడారు. మోదీ ప్రధాని అయ్యాక కార్పొరేట్ కంపెనీలకు రూ.16 లక్షల కోట్ల అప్పులు మాఫీ చేశారని.. అదే తాము రైతులకు రుణమాఫీ చేస్తే బీజేపీ నేతలు ప్రశ్నించడం ఏమిటని నిలదీశారు.తెలంగాణలో కాంగ్రెస్ హామీల అమలు విషయంలో ప్రధాని మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. "ఇచ్చిన హామీలన్నింటిలో విఫలమైన ప్రధాని నరేంద్ర మోదీ.. తెలంగాణ, కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్‌లలోని కాంగ్రెస్ ప్రభుత్వాల హామీలపై ఆరోపణలు చేస్తున్నారు.

మిగతా 2లో.



# నేడు వరంగల్‌లో పర్యటించనున్న సిఎం

- గ్రేటర్ వరంగల్ అభివృద్ధికి రూ.4,170 కోట్ల మంజూరు
- నేడు కాళోజీ కళాక్షేత్రం ప్రారంభం
- వరంగల్ కార్పొరేషన్ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేయనున్న సిఎం

హైదరాబాద్‌నవంబర్ 18ప్రజావినికిడి : నేడు వరంగల్ జిల్లాలో సిఎం రేవంత్‌రెడ్డి పర్యటించనున్నారు. అందులో భాగంగా పలు అభివృద్ధి పనులకు సిఎం రేవంత్ శ్రీకారం చుట్టనున్నారు. దీంతోపాటు ఇందిరా మహిళాశక్తి సభలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలోనే కాళోజీ కళాక్షేత్రాన్ని సిఎం రేవంత్ నేడు ప్రారంభించనున్నారు. హన్మకొండ బస్టాంప్ సమీపంలోని కుడా మైదానంలో 4.25 ఎకరాల్లో ఈ కళాక్షేత్రం నిర్మాణం జరిగింది. ఈ భవనాన్ని 1.39 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో నిర్మించారు. రూ.95 కోట్ల వ్యయంతో రెండు అంతస్థుల్లో దీనిని నిర్మించారు.మిగతాది 2లో...

# మూసీ పునరుజ్జీవం వద్దని కెసిఆర్ చెప్పగలరా

- అలా చెబితే...వెంటనే పనులు ఆపేస్తాం
- లగచర్ల ఘటనలో అధికారలుపై దాడి దారుణకాండ
- కెటిఆర్ అనుచరులే పక్కా ప్లాన్ చేశారు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్,నవంబర్ 18ప్రజావినికిడి : మూసీ పునరుజ్జీవంపై భారాస రాద్ధాంతం సృష్టిస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మండిపడ్డారు. మూసీ పునరుజ్జీవం వద్దని మాజీ సీఎం కేసీఆర్ బయటకు వచ్చ చెప్పగలరా అని సవాల్ చేశారు. అలా చెప్తే పనులు ఆపేస్తామని మంత్రి సవాల్ చేశారు. మూసీ మురికి కూపంగా ఉండాలనే వారు కోరుకుంటున్నారని మండిపడ్డారు. సబర్మతి పునరుద్దరణ కోరుకున్న బిజెపి ఇక్కడ మాత్రం డ్రామాలు ఆడతున్నదన్నారు. వికారాబాద్ జిల్లా లగచర్లలో ఘర్షణకు దిగింది కేటీఆర్ అనుచరులేనని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆరోపించారు. అధికారులపైనే దాడికి తెగబడ్డ గుండాలు బిఆర్ఎస్‌లో ఉన్నారని అన్నారు.



# దళిత రైతుల ఇళ్లపై దౌర్జన్యకాండ

- సీఎం బ్రదర్ రైతులపై దాడి చేసినా కేసులుండవా?
- లగచర్లలో అర్ధరాత్రి మహిళలపై పోలీసుల దాడి చేశారు
- గిరిజన రైతులను అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారు
- తెలంగాణలో ఏం జరుగుతుందో దేశానికి తెలియాలి
- ఈ ఘటనపై ప్రధాని, రాహుల్ గాంధీ స్పందించాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్

2 లో

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-3 పరీక్షలు





హైదరాబాద్,నవంబర్ 18ప్రజావినికిడి : టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మూడు పేపర్లకు కలిపి మొత్తంగా 50 శాతం మందే హాజరయ్యారు. పేపర్1 పరీక్షకు 51.1 శాతం, పేపర్ 2 పరీక్షకు 50.7శాతం హాజరు కాగా, సోమవారం నిర్వహించిన పేపర్ 3కి 50.24 శాతం మంది హాజరైనట్లు టీజీపీఎస్సీ అధికారులు వెల్లడించారు. అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 71.30 శాతం మంది హాజరు కాగా, అత్యల్పంగా వరంగల్ జిల్లాలో 49.93 శాతం మంది హాజరయ్యారు. ఈ గ్రూప్-3 నోటిఫికేషన్ ద్వారా 1363 పోస్టులను భర్తీ చేయనున్నారు.

# అబద్ధాలకు చిరునామా కాంగ్రెస్

**తెలంగాణలో హామీలు అమలు చేయకుండా మహారాష్ట్రలో ప్రచారమా?**

**భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**

హైదరాబాద్, నవంబర్ 18ప్రజావినికిడి : కాంగ్రెస్ పార్టీ అంటేనే అబద్ధాలకు చిరునామా అని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణలో ఇచ్చిన హామీలు, గ్యారంటీలు అమలు చేయని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి.. మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రచారం ఎలా చేశారని ప్రశ్నించారు. తెలంగాణలో గ్యారంటీలు, హామీలు అమలు చేసేశామంటూ మభ్యపెట్టారన్నారు. తెలంగాణ ప్రజలు చైతన్యవంతులని, వారిని ఎక్కువకాలం మాటలతో మభ్యపెట్టి రాజకీయం చేయలేరన్న విషయాన్ని కాంగ్రెస్ గుర్తుంచుకోవాలన్నారు. సోమవారం హైదరాబాద్ సమీపంలోని మన్నెగూడలో 'రాష్ట్ర ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలు' అనే అంశంపై భాజపా నిర్వహించిన కార్యశాలలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. ఎంపీలు డి.కె.అరుణ, ఈటల రాజేందర్, భాజపా శాసనసభాపక్ష నేత ఎ.మహేశ్వర్‌రెడ్డి, సభ్యత్వ నమోదు రాష్ట్ర





ఇన్‌ఛార్జి ఎన్.రామచంద్రరావుతో పాటు పలువురు ముఖ్య నేతలు, జిల్లా అధ్యక్షులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఎలాంటి మార్పు రాలేదని, భారాస సర్కారు తరహాలోనే కాంగ్రెస్ పాలన నడుస్తోందని విమర్శించారు. ప్రజా సమస్యలపై రాష్ట్రంలో ఎక్కడా చర్చ జరగడం లేదని,మిగతాది 2లో...

# క్వాంటమ్ కంప్యూటింగ్‌కి సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌గా తెలంగాణ

**: మంత్రి శ్రీధర్ బాబు**

హైదరాబాద్, నవంబర్ 18ప్రజావినికిడి : తెలంగాణాను త్వరలో క్వాంటమ్ కంప్యూటింగ్‌కు సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ గా మారుస్తామని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రకటించారు. ఇప్పటికే సాఫ్ట్ వేర్, ఫార్మా, లైఫ్ సైన్సెస్ పరిశోధన, అభివృద్ధిలో దేశం దృష్టిని ఆకర్షిస్తున్న రాష్ట్రానికి సిలికాన్ వ్యాలీ సంస్థలను తీసుకొస్తామని ఆయన వెల్లడించారు. 'ఆరోగ్య సంరక్షణ రంగంలో కృత్రిమ మేధ' అనే అంశంపై సోమవారం హైదరాబాద్ వెస్టిన్ హోటల్‌లో జరిగిన అంతర్జాతీయ సదస్సులో ఆయన ప్రసంగించారు.ఏఐజి ఛైర్మన్ డా. నాగేశ్వరరెడ్డి, సింగపూర్ నేషనల్ యూనివర్సిటీకి చెందిన డా. డియన్ హో, నారాయణ వైద్యాలయ వైస్ ఛైర్మన్ వీరేన్ శెట్టి, ప్రపంచ ఆరోగ్యసంస్థ డిజిటల్ హెల్త్ విభాగం సభ్యుడు డా. రాజేంద్ర గుప్తా లు పాల్గొన్న ఈ సదస్సులో శ్రీధర్ బాబు కీలకోపాన్యాసం చేశారు. నాలుగో పారిశ్రామిక విప్లవానికి





కేంద్రంగా ఉన్న హైదరాబాద్ నగరం ఆరోగ్య సంరక్షణలో కృత్రిమ మేథను విస్తృతంగా వినియోగించే దిశగా ముందుకు నడుస్తుందని అన్నారు. రేడియాలజీ రోగనిర్ధారణ పరీక్షల్లో స్పెషలిస్టు వైద్యులకు ఇప్పటికే ఏఐ తోడ్పడుతోందని, పరిశోధనల ద్వారా దీనిని పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా పరిశోధనలు జరగాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాక్సిన్ కేంద్రంగా ఘనత సాధించడంలో, హెల్త్ సైన్సెస్‌లో నగరాన్ని అత్యున్నత స్థాయికి తీసుకెళ్లిన పారిశ్రామిక వేత్తలు, సంస్థలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# సవాల్ చేస్తున్నా కమిటీని పంపండి!

**(మొదటి పేజి తరువాయి)**

తెలంగాణలో యువతకు 50 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, ఎల్‌బీ నగర్ స్టేడియంలో స్వయంగా నేను నియామక పత్రాలు అందించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా పుణేలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పదకొండేళ్ల పాలన తర్వాత కూడా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక సక్సెస్ స్టోరీ లేదన్నారు. ఈ పదకొండేళ్లలో కేంద్ర ప్రభుత్వానికి, ఇక్కడ మహారాష్ట్రలోని మహాయుతి ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక్క విజయగాథ లేదని తెలిపారు. ప్రతిసారి బాంబు పేలుళ్లు.. ఇతర కొత్త కొత్త అంశాలను ప్రధానమంత్రి మోదీ.. బీజేపీ ఎన్నికల ముందుకు తెరపైకి తెస్తున్నాయి.. చెప్పుకోవడానికి ఏం లేకనే వాటిపై ఆధారపడుతున్నారని తెలిపారు. 2014 ఎన్నికలకు ముందు రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, 2002కు ముందే దేశంలోని ప్రతి పేదవానికి ఇల్లు నిర్మిస్తామని నరేంద్ర మోడీ హామీ ఇచ్చారన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేయకపోగా వారికి వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలు తెచ్చారని తెలిపారు. 16 నెలల పాటు రైతులు ధర్నాలు, ఆందోళనలు చేశారన్నారు. ఆ సమయంలో 700 మందికిపైగా రైతులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. దేశంలోనే అత్యధికంగా మహారాష్ట్రలోనే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు%ొ% ఈ విషయంపై ప్రధానమంత్రి మాట్లాడరు..? అని ప్రశ్నించారు. నేను ఎంపీగా ఉన్నప్పుడు 2 కోట్ల ఉద్యోగాలపై లోక్‌సభలో ప్రశ్నించా అన్నారు. కేవలం 7.50 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని సమాధానం ఇచ్చారు%ొ% అంటే పదకొండేళ్ల పాలనలో ఒక్క శాతం ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. రైతులు, పేదలు, ఉద్యోగాల విషయంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇచ్చిన హామీలంటిన్నిలో విఫలమైన నరేంద్ర మోదీ తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ ల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హామీలపై ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి హోదాలో తాను సవాల్ విసురుతున్నా అన్నారు. కేంద్ర మంత్రి లేదా కేంద్ర ఉన్నతాధికారి ఆధ్వర్యంలో ఒక కమిటీ వేసి తెలంగాణకు పంపాలని తెలిపారు. వాళ్లకు వివరాలు ఇస్తాం.. అవసరమైతే వారి విమాన ఖర్చులు మేమే భరిస్తామన్నారు. మేము 50 రోజుల్లో రైతుల రుణ ఖాతాల్లో రూ.18 వేల కోట్లు వేసి రుణ మాఫీ చేశాం%ొ% ప్రతి రైతు ఖాతా వివరాలు అందిస్తామన్నారు. తెలంగాణలో యువతకు 50 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. ఎల్‌బీ నగర్ స్టేడియంలో స్వయంగా నేను నియామక పత్రాలు అందించా అన్నారు. తెలంగాణలో మహిళలు ఎక్కడి నుంచైనా ఎక్కడి వరకైనా ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించాలన్నారు. ఇప్పటికే కోట్లాది మంది మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారని తెలిపారు. 2004లో సోనియా గాంధీ సూచన మేరకు దీపం పథకం కింద రూ.400 కే గ్యాస్ సిలిండర్..స్టవ్ కేంద్ర ప్రభుత్వం అందజేసిందన్నారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత రూ.400 గ్యాస్ సిలిండర్‌ను రూ.1200కు పెంచారన్నారు. సిలిండర్ ధర పెంపు ద్వారా పేద మహిళలు రూపాయి రూపాయి వంటింట్లో దాచుకున్న డబ్బును మోడీ చోరీ చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో పేద మహిళలకు రూ.500కే సిలిండర్ ఇస్తున్నాం%ొ% 50 లక్షల కుటుంబాలు రూ.500కే సిలిండర్ ఇస్తున్నాం.. కావాలంటే ఆ వివరాలు అందిస్తామన్నారు.రైతులకు 24 గంటలు ఉచిత కరెంట్ సరఫరా చేస్తున్నాం.. పట్టణాలు, పల్లెల్లో పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇస్తున్నామన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ రాష్ట్రంలోనూ రానంత ధాన్యం దిగుబడి తెలంగాణలో ఈ సారి వచ్చిందన్నారు. మొత్తం 1.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండింది.. ఎమ్మెస్పీకి అదనంగా రైతులకు ప్రతి క్వింటాకు మా ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తోందన్నారు. పేదలకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందించేందుకు గానూ సోనియా గాంధీ నేతృత్వంలో దేశంలోనే మొదటి సారిగా రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. ఇప్పుడు దానిని ు. ముంబయిలోని ధారావిని కబ్జా చేసేందుకు విద్రోహులైన శిందే, అజిత్ పవార్, అశోక్ చవాన్‌ను వినియోగించుకుంటున్నారని తెలిపారు. రూ.12 కోట్ల మహారాష్ట్ర ప్రజలకు ఒకటి విజ్ఞప్తి చేస్తున్నా అన్నారు. ఇది ఎన్నిక కాదు.. ఇదో యుద్ధం.. గుజరాత్‌కు చెందిన ఇద్దరు మహారాష్ట్రను దోచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర ప్రజలు ఆలోచించి వచ్చే ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీకి (ఎంవీఏ) ఓటు వేయాలన్నారు.మహారాష్ట్రలో ఎంవీఏను గెలిపిస్తే తెలంగాణలో అమలవుతున్న అన్ని హామీలు మహారాష్ట్రలో అమలవుతాయన్నారు. విలేకరుల ప్రశ్నలకు సీఎం రేవంత్ రెడ్డి జవాబులు అన్నారు. మైనారిటీ రిజర్వేషన్లు చట్టపరంగా చేయాల్సినవి%ొ% తెలంగాణలో మేం 4 శాతం అమలు చేస్తున్నాం.. ఇక్కడ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇక్కడ చర్చించి నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. మోడీకి కేంద్రంలో పదకొండేళ్లలో విజయ గాథ లేదు.. గుజరాత్‌లోనూ లేదు.. చరిత్రలో మహారాష్ట్ర గురించి శివాజీ.. అంబేద్కర్ తదితరుల గొప్పతానాన్ని చదువుకున్నారని తెలిపారు.ఇప్పుడు మీరు షిండే.. అజిత్ పవార్ గురించి ఏం చెప్పాలనుకుంటున్నారు..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ లో విభేదాలంటూ బీజేపీ వాట్సాప్ యూనివర్సిటీ తప్పుడు ప్రచారం చేస్తోందని కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలోనూ జూనియర్లు.. సీనియర్లు అని ప్రచారం చేశారన్నారు.కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్‌లోనూ అలానే ప్రచారం చేశారని తెలిపారు. చివరకు ఏమైంది..? సంక్షోభ సమయంలోనే పార్టీలోనైనా.. దేశంలోనైనా జెండా పట్టుకునేందుకు నూతన నాయకత్వం బయటకు వస్తుందన్నారు. సంక్షోభం లేకుండా మీకు కొత్త నేత రారని తెలిపారు. మోడీ.. అంబానీ, అదానీ కోసం పని చేస్తారన్నారు. ఇప్పుడు అంబానీ కూడా లేరు.. అదానీ ఒక్కరి కోసమే పని చేస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అదానీకి మహారాష్ట్రను పూర్తిగా దోచిపెట్టేందుకు వారు ప్రయత్నిస్తున్నారని అన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో 95 శాతానికిపైగా ప్రజలు హిందువులు.. వారు బీజేపీకి ఓటు వేయలేదు.. కాంగ్రెస్‌కు వేశారు. మహారాష్ట్రలోనూ కాంగ్రెస్‌ను ఆదరిస్తారన్నారు. మోడీ ప్రధానమంత్రి అయ్యాక కార్పొరేట్ కంపెనీల అప్పులు రూ.16 లక్షల కోట్లు మాఫీ చేశారన్నారు. అదే మేం రైతులకు రుణమాఫీ చేస్తే బీజేపీ నేతలు ప్రశ్నిస్తున్నారని తెలిపారు. పేద మహిళలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తే ఎందుకు చేస్తారని ప్రశ్నిస్తున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. పేద మహిళలకు అందించే సంక్షేమం, సహాయం తిరిగి మార్కెట్‌లోకి వస్తుందని, అది ఖర్చు కాదు పెట్టుబడి అని రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.

# దళిత రైతుల ఇళ్లపై దౌర్జన్యకాండ

న్యూఢిల్లీ,నవంబర్ 18ప్రజావినికిడి :

మణిపూర్, లక్షద్వీప్ కంటే లగచర్ల ఘటన చిన్నదేమీ కాదని.. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు డిమాండ్ చేశారు. లగచర్ల బాధితులతో కలిసి ఆయన జాతీయ మానవహక్కుల సంఘాన్ని కలిశారు. అనంతరం బాధితులతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణలో ఏం జరుగుతుందో దేశానికి తెలియాలని.. పేద గిరిజనుల భూములను రేవంత్ సర్కార్ బలవంతంగా గుంజుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. అర్ధరాత్రి పోలీసులు, ప్రైవేటు వ్యక్తులతో కలిసి దళిత రైతుల ఇళ్లపై దౌర్జన్యకాండ జరుగుతుందని.. సీఎం బ్రదర్ గిరిజన రైతులపై దాడి చేసినా కేసులుండవని విమర్శించారు. ప్రజాప్రతినిధి కాకున్నా సీఎం సోదరుడికి కలెక్టర్ స్వాగతం పలుకుతున్నారన్నారు. రాజ్యాంగ రక్షకులమంటున్న రాహుల్ సీఎం నియోజకవర్గంలో దమనకాండ స్పందించాలన్నారు. లగచర్లలో అర్ధరాత్రి మహిళలపై పోలీసుల దాడి చేశారని.. గిరిజన రైతులపై అక్రమంగా అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారన్నారు.లగచర్ల ఘటనపై ప్రధాని మోదీ, రాహుల్, ఖర్గే ఎందుకు స్పందించరు? అంటూ ప్రశ్నించారు. మణిపూర్, లక్షద్వీప్ కంటే లగచర్ల ఘటన చిన్నదేమీ కాదని.. సీఎం సోదరుడి కంపెనీ కోసమే ఇంతమంది గిరిజనులు బాధపెడుతున్నరని ఆరోపించారు. తెలంగాణలో ఏం జరుగుతుందో తెలియనట్లు బీజేపీ నాటకాలు ఆడుతుందని.. సీఎం నియోజకవర్గంలో జరుగుతున్న దమనకాండపై స్పందించాలని డిమాండ్ చేశారు. పేద గిరిజనుల బాధ రాహుల్‌గాంధీకి కనిపిస్తలేదా?.. లగచర్లపై అర్ధరాత్రి దమనకొండ బీజేపీకి కనబడడం లేదా? అంటూ నిలదీశారు. కొడంగల్‌లో 3వేల ఎకరాల్లో ఫార్మా విలేజీ కోసం సీఎం నిర్ణయించారని.. రైతులకు నోటీసులు ఇచ్చి.. వాటిని తిరస్కరించిన వారిని బెదిరిస్తున్నారన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం గడువు ముగిసింది.. రాహుల్ ఇప్పటికైనా స్పందించాలని.. రైతులతో చర్చలు జరిపేందుకు ఎవరూ ముందుకురావడం లేదన్నారు. ఫార్మా సిటీ కోసం మా హయాంలో 14వేల ఎకరాల భూమిని సేకరిస్తున్నారని.. తమ హయాంలో ఆ రైతులందరినీ ఒప్పించి భూములను సేకరించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎత్తి చూపితే అక్రమ అరెస్టులు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిందని.. మా బీఆర్ఎస్ నేతలందరూ జాతీయ మానవహక్కుల, మహిళా హక్కుల కమిషన్‌ను కలిశారన్నారు. ఎస్టీ హక్కుల కమిషన్ సైతం కలిసి లగచర్ల దమనకాండ వివరించారన్నారు. సీఎం నియోజకవర్గంలో తొమ్మిది నెలలుగా గొడవలు జరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. ఎకరానికి రూ.60-రూ.70లక్షల విలువైన భూమికి రూ.10లక్షలు ఇస్తామంటున్నారని.. లగచర్ల అర్ధరాత్రి మహిళలనీ చూడకుండా దాడులు చేశారన్నారన్నారు. గిరిజన రైతులను అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారని.. మణిపూర్ గురించి మాట్లాడే రాహుల్ గాంధీ కొడంగల్ దమనకాండపై ఎందుకు మాట్లాడరు ? మండిపడ్డారు. రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీ సైతం స్పందించాలని డిమాండ్ చేశారు. రాజ్యసభలో ఈ విషయం లేవనెత్తుతాం.. పార్లమెంట్‌లోనూ ఈ విషయం మాట్లాడాలని కోరుతామన్నారు. లగచర్ల బాధితుల తరపున ఢిల్లీకి బీఆర్ఎస్ శ్రేణులందరికీ ధన్యవాదులు చెబుతున్నానన్నారు. న్యాల్‌కల్‌తో పాటు పలుచోట్ల భూముల విషయంలో ప్రజలు నిరసనలు తెలుపుతున్నారని.. కందుకూరు, యాచారంలో పర్యటించి రైతుల్లో కాంగ్రెస్ నేతల్లో విషం నింపారన్నారు. అదే 14వేల ఎకరాల్లో ఫోర్త్‌సిటీ, ఫార్మా విలేజీలను ఏర్పాటు చేస్తున్నారని, భూములు ఇవ్వకపోతే తొక్కుతామని సీఎం సోదరుడు అంటున్నాడని మండిపడ్డారు. కొడంగల్ నియోజకవర్గంలో ఇంత ఆందోళన జరిగితే రేవంత్ మహారాష్ట్రలో ప్రచారం చేస్తారా? అంటూ ధ్వజమెత్తారు. ఢిల్లీకి మూటలు పంపుతున్నందుకు రేవంత్ ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటారని.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచే ఉద్దేశం మాకు లేదన్నారు.

# నేడు వరంగల్‌లో పర్యటించనున్న సిఎం

**(మొదటి పేజి తరువాయి)**

గ్రేటర్ వరంగల్ అభివృద్ధికి ప్రభుత్వం రూ.4,170 కోట్లను మంజూరు చేసింది. దీనికి సంబంధించిన నిధులను పరిపాలన అనుమతుల కింద మంజూరు చేస్తున్నట్టు పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్ జిఓ జారీ చేశారు. వరంగల్ కార్పొరేషన్ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం ఈ నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. నేడు సిఎం రేవంత్ ఈ పనులకు కూడా శంకుస్థాపన చేయనున్నారు. మాస్టర్‌ప్లాన్ ద్వారా మూడు దశల్లో ఈ పనులు జరుగుతాయి.మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణంలో భాగంగా భూసేకరణకు రూ.205 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. దీంతోపాటు కుడా మాస్టర్‌ప్లాన్‌కు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. గ్రేటర్ వరంగల్ సిటీ అడ్మినిస్ట్రేటివ్ టవర్ల నిర్మాణానికి రూ.32.50 లక్షల నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం. ఇన్నర్‌రింగ్ రోడ్డు పొడిగింపుతో పాటు 8.30 కి.మీల ఇన్నర్ రింగ్‌రోడ్డు నిర్మాణానికి రూ.80 కోట్ల నిధులను కేటాయిస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# అబద్ధాలకు చిరునామా కాంగ్రెస్

**(మొదటి పేజి తరువాయి)**

వ్యక్తులను విమర్శించడమే రాజకీయంగా మారిందన్నారు. రెండు పార్టీల నాయకులు వ్యక్తిగత ఆరోపణలతో బాధ్యతారహితంగా వ్యవహరిస్తూ రాజకీయాలను కలుషితం చేస్తున్నారని మండిపడ్డారు. గుజరాత్‌కు గులాం అంటూ తనను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి అన్నారని, తాను ఎవరికీ గులాం కాదని, భారతీయులకు మాత్రమే గులాం అని అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ పుట్టిన, తెలంగాణను రక్షించిన సర్దార్ పటేల్ పుట్టిన గడ్డ, దేశంలో 25 కోట్ల మంది ప్రజలను దారిద్ర్యరేఖ నుంచి బయటకు తీసుకువచ్చిన ప్రధాని మోదీ పుట్టినగడ్డ గుజరాత్‌కు గులాంనేనని స్పష్టం చేశారు. ఇటలీకి, నకిలీ గాంధీ కుటుంబానికి గులాం కాదని అన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలు, అక్రమ వ్యవహారాలు, భూదందాలను ప్రశ్నిస్తే.. జవాబు చెప్పలేకే వ్యక్తిగతంగా బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రానున్న స్థానిక సంస్థల, ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణులు క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వట్టి మాటలు, అబద్ధాలు, ప్రత్యర్థులపై బురదజల్లే రాజకీయాలు, ఢిల్లీ పర్యటనలు, తెలంగాణ ప్రజలపై ఆర్-ఆర్ ట్యాక్స్‌తో ఏడాది పాలన పూర్తి చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. మూసీ ప్రక్షాళనకు రూ.లక్షన్నర కోట్లు ఎక్కడి నుంచి తెస్తారని ప్రశ్నించారు. తెలంగాణను అప్పుల రాష్ట్రంగా, మద్యపాన రాష్ట్రంగా భారాస మార్చిందని, ఇప్పుడు కాంగ్రెస్ ఏటీఎంగా మార్చుకుందని ఆరోపించారు. తెలంగాణ సమాజాన్ని తాకట్టు పెట్టి భారాస రూ.ఏడు లక్షల కోట్ల అప్పులు చేసిందని విమర్శించారు.

# మా భూములను వదిలేయాలి

## మా భూములు ఇచ్చేది లేదు

## ఉన్న భూమి మొత్తం తీసుకుంటానంటే ఎలా?

## భూములు పోయాక మేం ఎలా బ్రతకాలి?

## మా ఇంట్లోనే భయపడుతూ బతుకుతున్నాం

## లగచర్ల బాధితుల ఆవేదన

## జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు

న్యూఢిల్లీ,నవంబర్ 18ప్రజావినికిడి :


తమ భూములను వదిలేయాలని సీఎం రేవంత్ రెడ్డిని లగచర్ల ఫార్మా కంపెనీ బాధితులు విజ్ఞప్తి చేశారు. ఉన్న భూమి మొత్తం తీసుకుంటా అంటే ఎలా బతకాలని ప్రశ్నించారు.ఇంట్లో ఉండాలంటేనే భయం వేస్తోందని.. పోలీసులు ఎప్పుడు వచ్చి ఏం చేస్తారోనని బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. లగచర్లలో అర్ధరాత్రి సమయంలో పోలీసులు సృష్టించిన అరాచకంపై బాధితులు ఢిల్లీలోని జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. మా భూములు ఇచ్చేది లేదంటూ గత 9 నెలలుగా చాలా ధర్నాలు చేస్తున్నామి లగచర్ల బాధితులు తెలిపారు. మేము ధర్నాలు చేసినప్పుడు సీఎం సోదరుడు తిరుపతి రెడ్డి, కలెక్టర్ సహా ఏ అధికారి రాలేదు.. కానీ మొన్న మాత్రం కలెక్టర్ సాధారణ దుస్తుల్లో పోలీసు సెక్యూరిటీ లేకుండా వచ్చారని పేర్కొన్నారు. దీంతో కొంతమంది పిల్లలు తెలియకుండా దాడి చేశారని చెప్పారు. ఆ దాడిని సాకుగా చూపి అర్ధరాత్రి500 మంది పోలీసులు వచ్చి, కరెంట్ బంద్ చేసి తమపై దౌర్జన్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కుతిక పిసికి, కళ్లకు బట్టలు కట్టి, ఇష్టానుసారం బూతులు తిడుతూ కొట్టారని కన్నీళ్లు పెట్టుకున్నారు. మగవాళ్లందరనీ అరెస్ట్ చేశారని.. మిగిలిన మగవాళ్లు ఊరు వదిలి పారిపోయారని తెలిపారు.మా భూములు ఎట్టిపరిస్థితుల్లో ఇవ్వమని లగచర్ల బాధితులు స్పష్టం చేశారు. తమ భూములను వదిలేయాలని.. తమ వారిని వదిలేయాలని కోరారు. తమకు ఉన్న మొత్తం భూమిని తీసుకుంటా అంటే ఎలా బతకాలని ప్రశ్నించారు. ఎప్పుడు పోలీసులు వచ్చి ఏం చేస్తారోనని.. ఇంట్లో ఉండాలంటేనే భయం వేస్తోందని చెప్పారు. తమ ఇంట్లో ఉన్న మగవాళ్లందరినీ తీసుకెళ్లారని%ొ% ఎనిమిది రోజులుగా తమ పిల్లలు ఎక్కడున్నారో తెలియదని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఉన్నప్పుడు మేము చాలా బాగా బతికామని.. గత 9 నెలలుగా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. తమమా ప్రాణాలు పోయినా సరే ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వమని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డిని కలిసేందుకు వెళ్తే తమను బెదిరించి పంపించారని చెప్పారు.

# సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ కొణతం అరెస్ట్

## ప్రశ్నిస్తే సంకెళ్లు..! నిలదీస్తే అరెస్టులు..!! కొణతం దిలీప్ అరెస్టుపై మండిపడ్డ కేటీఆర్ కొణతం దిలీప్ అరెస్ట్ ను ఖండించిన హరీశ్‌రావు

హైదరాబాద్,నవంబర్ 18ప్రజావినికిడి :

సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారనే ఆరోపణల నేపథ్యంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ కొణతం దిలీప్‌ను సోమవారం సైబర్ క్రైమ్ పోలీసులు హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డిజిటల్ మీడియా హెడ్‌గా కొణతం దిలీప్ వ్యవహరించారు. అయితే గత ఏడాది చివరలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువు తీరింది. ఈ నేపథ్యంలో కొణతం దిలీప్.. ఆ పదవి నుంచి తప్పుకున్నారు. నాటి నుంచి రేవంత్ సర్కారే లక్ష్యంగా ఆయన సోషల్ మీడియాలో విమర్శలు గుప్పిస్తున్నారు. మూసీ పరివాహక ప్రాంతంలో హైడ్రా రంగంలోకి దిగడంతోపాటు లగచర్ల ఘటనలపై దీనిని ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుంది. ఆ క్రమంలో చర్యలు చేపట్టింది. ఇలాంటి పోస్టులు పెట్టిన.. పెడుతున్న వారిపై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సమాయత్తమైంది. ఈ నేపథ్యంలో కొణతం దిలీప్‌ను అరెస్ట్ చేసినట్లు సమాచారం. మరోవైపు బీఆర్ఎస్ పార్టీలో కొణతం దిలీప్ సోషల్ మీడియా హెడ్‌గా వ్యవహరిస్తున్నారని తెలుస్తుంది. మరోవైపు కొణతం దిలీప్ అరెస్ట్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు. కొణతం దిలీప్ అరెస్ట్‌ను ఆయన ఖండించారు. కక్షపూరిత, ప్రతీకార చర్యలు మానుకోవాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయన హితవు పలికారు. ప్రజా ప్రభుత్వం అని ప్రచారం చేసుకుంటూ.. అప్రజాస్వామికంగా వ్యవహరించడం దుర్మార్గమని



ఆయన పేర్కొన్నారు. ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టి వేధించడం సిగ్గు చేటన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు కొణతం దిలీప్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఆయనను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా హరీశ్ రావు స్పందించారు. తెలంగాణ డిజిటల్ మీడియా మాజీ డైరెక్టర్ కొణతం దిలీప్‌ను పోలీసులు మళ్లీ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. దిలీప్ అరెస్టును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశ్నిస్తే సంకెళ్లు వేయడం.. నిలదీస్తే అరెస్టు చేయడం సరికాదన్నారు కేటీఆర్.నియంత రాజ్యమది.. నిజాం రాజ్యాంగమిది.. అని రేవంత్ రెడ్డి సర్కార్‌ను దుయ్యబట్టారు. కాంగ్రెస్ వైఫల్యాలను ఎత్తిచూపినందుకే కొణతం దిలీప్ అరెస్ట్.. విచారణకు రమ్మని పిలిచి అక్రమంగా అరెస్ట్ చేస్తారా? అని ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు.ఎన్నాళ్లు ఈ అక్రమ అరెస్టులతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తావ్! ప్రజాస్వామ్య ప్రేమికులం.. ప్రజాస్వామ్యబద్ధంగానే ఎదుర్కొంటాం! అని తేల్చిచెప్పారు కేటీఆర్. నీ అక్రమ అరెస్టులకో.. నీ ఉడత బెదిరింపులకో.. భయపడం..! నీ అక్రమ అరెస్టులకు భయపడేవాడు ఎవరూ లేరిక్కడ అని కేటీఆర్ స్పష్టం చేశారు. చివరగా జై తెలంగాణ అని పేర్కొంటూ కేటీఆర్ తన ట్వీట్‌ను ముగించారు. తెలంగాణ మాజీ డిజిటల్ డైరెక్టర్ కొణతం దిలీప్‌ను పోలీసులు మళ్లీ అరెస్టు చేశారు. కోర్టు ఆదేశాల మేరకు విచారణ నిమిత్తం సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు వచ్చిన దిలీప్ కొణతంను అరెస్ట్ చేసిన పోలీసులు తెలిపారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
మంగళవారం 19 నవంబర్ 2024

## రూ.50వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ పంచాయితీ రాజ్ ఏఈ పాండురంగారావు..



ప్రజావినికిడి,(జోగులాంబ):జోగులాంబ గద్వాల జిల్లాఎర్రవల్లి మండలం రాజశ్రీ గార్లపాడు గ్రామంలో మైనారిటీ షాదిఖానా భవన నిర్మాణ పనులకు బిల్లులు చేయడానికి ఓ వ్యక్తి నుంచి 50,000 రూపాయల లంచం తీసుకుంటూ.. ఎర్రవల్లి చౌరస్తాలో రెడ్ హ్యాండెడ్ గా అధికారులకు పట్టుబడిన ఇటీక్యాల మండల పంచాయితీ రాజ్ ఏఈ పాండురంగారావు..

# పేద కుటుంబానికి రూ.50వేల ఆర్థిక సహాయం

### పేదలకు చేయూతనిస్తాం:రాజ్ కుమార్ రెడ్డి



ప్రజావినికిడి,(నారాయణపేట):
ఆపదలో ఉన్న పేదలకు చేయూతనిచ్చేందుకు భీష్మ రాజ్ ఫౌండేషన్ ఎనలేని కృషి చేస్తుందని భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ కే.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా నారాయణపేట బురుడువాడి ప్రాంతానికి చెందిన రంగాపూర్ బలరాం ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు. రంగాపూర్ బలరాం కుమారుడు అంగవైకల్యంతో బాధపడుతున్నాడు. చాలీచాలని జీతంతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు. విషయాన్ని తెలుసుకున్న భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ కే.రాజ్ కుమార్ రెడ్డి, సభ్యులు అతని కుటుంబ పోషణ నిమిత్తం రూ.50వేల రూపాయల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రంగాపూర్ బలరాం కుమారుడు అంగవైకల్యంతో బాధపడుతున్నాడని, బలరాంకు వచ్చే జీతం కుటుంబాన్ని పోషించడం కష్టంగా మారిందని తెలిపారు. తన స్నేహితులు, ఫౌండేషన్ సభ్యుల ద్వారా రంగాపూర్ బలరాం కుటుంబ పరిస్థితులను తెలుసుకుని అతని కుటుంబ పోషణ నిమిత్తం రూ.50వేల చెక్కును అందజేయడం జరిగిందని పేర్కొన్నారు.రాజ్ కుమార్ రెడ్డి వెంట బాలాజీ,తిప్పన్న, సుదర్శన్ రెడ్డి, లక్ష్మీకాంత్,శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, హన్మంతు,శివరాజ్, వై.సంతోష్,నర్సింహ, గోపాల్,బాధితుడి కుటుంబ సభ్యులు ఉన్నారు.

# బైరామల్ గూడ లో పర్యటించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
చంపాపేట డివిజన్ పరిధిలోని బైరామల్ గూడ పాత గ్రామంలో నూతన డ్రైన్స్ నిర్మాణ పనుల్లో నేపథ్యంలో అట్టి ప్రదేశం నందు ఎల్బీనగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి స్థానిక నాయకులు అలాగే బస్తివాసులచే కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా బస్తీవాసులు మాట్లాడుతూ, పెరుగుతున్న జనాభా నేపథ్యంలో ఇక్కడ ప్రస్తుతం మళ్ళీ 8 ఇంచుల డ్రైన్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది.గతంలో కూడా ఇక్కడ 8 ఇంచుల డ్రైన్స్ నిర్మాణం చేపట్టడం జరిగింది.కావున అట్టి డ్రైన్స్ స్థానంలో 12 ఇంచులా డ్రైన్స్ నిర్మాణం చేపట్టాలని కోరారు.వెంటనే స్పందించిన సుధీర్ రెడ్డి అక్కడ నుంచి అధికారులకు ఫోన్ చేసి డ్రైన్స్ సైజ్ పెంచాలని ఆదేశించారు.వారు కూడా ఒప్పుకోవడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు.అట్టి పనుల నేపథ్యంలో ప్రజలు కూడా అధికారులకు తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గజ్జల మధుసూదన్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు రాజిరెడ్డి,మహిళా అధ్యక్షురాలు రోజారెడ్డి,చీర శ్రీనివాస్,బొంబాయి,ఉమ మహేశ్వర్,రాజు, కల్పన,అనసూయ, సతిరెడ్డి,జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలులో రేవంత్‌రెడ్డి డకౌట్ : హరీశ్‌రావు

హైదరాబాద్, నవంబర్ 18ప్రజావినికిడి :కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి డకౌట్ అయ్యారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. పేదోళ్ల ఇండ్లు కూలగొట్టడమే రేవంత్ హిట్ వికెట్ అని పేర్కొన్నారు. తుర్కయాంజల్ జేబీ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ ఛాంపియన్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్‌లో హరీశ్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గెలిచిన టీం కాదు, ఓడిపోయిన టీం కూడా బాగా ఆడారు. గెలుపోటములు చాలా సహజం. భవిష్యత్తులో గెలుపు కోసం పోరాటం చేయాలి. ఆరు గ్యారెంటీలు బంద్ పెట్టి మూసీ దుకాణం మొదలు పెట్టిండు రేవంత్ రెడ్డి. 31 ఎస్టీపీలు, రూ. 3800 కోట్లతో మూసీ అభివృద్ధిని కేసీఆర్ ప్రారంభించాడు. కాళేశ్వరం ద్వారా గోదావరి నీళ్లను రూ. 1100 కోట్లతో మూసీలో పోయాలని ప్లాన్ చేశారు. మూసీ శుద్ధి చేయాలంటే గోదావరి నీళు తేవాలి. అంతేగాని గరీబోళ్ల ఇల్లు కూలగొట్టడం కాదు. మూసీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తా అంటే బీఆర్ఎస్ ఊరుకోదు అని హరీశ్‌రావు హెచ్చరించారు. సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ప్రతి సంవత్సరం రూ. 20 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చారు. ఏడాది అవుతున్నది ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు రేవంత్ అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

# జానమ్మ చెరువును మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేస్తాం..

**గత పాలకుల వైఫల్యంతోనే అభివృద్ధికి నోచుకోని జానమ్మ చెరువు..**

**ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యం..**

**తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**



ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ పట్టణ నడిబొడ్డులో ఉన్న జానమ్మ చెరువును సుందరీ కరణ చేసి మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్,షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివరించారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని పదో వార్డులో ఉన్న జానమ్మ చెరువు సుందరీకరణ కోసం శంకుస్థాపన చేశారు.సుమారు రెండు కోట్ల నిధులతో జానుముచెరువును సుందరీ కరణ చేయడంతో పాటు చెరువులో పర్యటించే విధంగా బోటు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఉదయం,సాయంత్రం సమయాల్లో ప్రజలు ఆహ్లాదంగా పర్యటించే విధంగా జానమ్మ చెరువును సుందరీ కరణ చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా పీర్ల బావిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు వివరించారు. ఈ అభివృద్ధి పనుల్లో రెండు కోట్ల కంటే ఎక్కువ నిధులు అవసరమైతే నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

**కళాశాల భవన నిర్మాణానికి 5 లక్షల విరాళం**

షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి ఆద్య డెంటల్ ఆసుపత్రి యజమాన్యం డాక్టర్ రజిత గిరి దంపతులు అయిదు లక్షల చెక్కును విరాళంగా స్థానిక శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ కు అందజేశారు.కళాశాల భవన నిర్మాణ అభివృద్ధి పనుల్లో దాతలు ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వడం ఎంతో సంతోషించదగ్గ విషయమని పేర్కొన్నారు. విరాళాలు ఇచ్చే దాతల పేర్లు కళాశాల భవనంలో స్థిరసాయిగా నిలిచే విధంగా ఏర్పాట్లు చేయనున్నట్లు వివరించారు.విరాళం అందజేసిన ఆసుపత్రి యజమాన్యాన్ని శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్,కమిషనర్ వెంకన్న,కౌన్సిలర్ శ్రావణి,మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం,పట్టణ అధ్యక్షులు కొంకల చెన్నయ్య,కాంగ్రెస్ నేతలు మహమ్మద్ ఇబ్రహీం,బాబర్ ఖాన్, జమ్రుద్ ఖాన్,బస్వం అప్ప,లింగారెడ్డి గూడా అశోక్,సీతారాములు ఉన్నారు.

# సీఎం రేవంత్ సోదరుడి అరాచకాలు..

### లగచర్ల ఘటనపై బీజేపీ ఎంపీల సంచలన వ్యాఖ్యలు..

ప్రజావినికిడి,)సంగారెడ్డి):
సీఎం రేవంత్‌రెడ్డికు ఫార్మా కంపెనీలపై అంత ప్రేమ ఎందుకని బీజేపీ ఎంపీ డీకే అరుణ ప్రశ్నించారు. ఇవాళ(సోమవారం) సంగారెడ్డి జిల్లాలోని సెంట్రల్ జైలు వద్దకు వెళ్లి లగచర్ల కేసులో జైలులో ఉన్న 16 మందితో బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్,డీకే అరుణ, ఆ పార్టీ కీలక నేతలు ములాఖత్ అయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ,లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీకి భూమి ఇవ్వబోమని 8 నెలలుగా ఆందోళన చేస్తున్నారని అన్నారు. బలవంతంగా భూములు లాక్కుంటామని అధికారులు చెప్పడంతో రైతులు ఆగ్రహనికి గురయ్యారని చెప్పారు.రైతులు ప్రజాభిప్రాయ సేకరణను బహిష్కరించారని అన్నారు.వాస్తవంగా ప్రజాభిప్రాయ సేకరణకు రాకపోతే వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక్కరే ఎందుకు వెళ్లారని నిలదీశారు. పోలీసుల వైఫల్యంతోనే ఈ ఘటన జరిగిందని చెప్పారు.సీఎం రేవంత్ సోదరుడు అక్కడ ఉన్న రైతులను బయపెట్టారని అన్నారు.భూములు ఎలాగైనా గుంజుకుంటామని చెప్పారన్నారు.ఈ ఘటన తర్వాత రాత్రి గ్రామాల్లోకి వచ్చి పోలీసులు ఇష్టం వచ్చినట్లుగా దాడి చేశారని అన్నారు. గొడవ జరిగిన ఘటనలో కాంగ్రెస్ పార్టీ వారిని వదిలేసి మిగతా వారిని అరెస్ట్ చేశారని మండిపడ్డారు.
భూములు ఇవ్వమని చెబితే సీఎం రేవంత్ స్వయంగా వెళ్లి వారిని కలిసి మాట్లాడితే బాగుండేదని అభిప్రాయం వ్యక్తం చేశారు.కానీ ఇవన్నీ చేయకుండా భయపెట్టి దాడులు చేయించి ఇలా చేయడం కరెక్టు కాదని హితవు పలికారు.సీఎం సోదరుడు అక్కడికి వెళ్లవచ్చు కానీ తనను అక్కడికి వెళ్లకుండా ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు.రైతులతో దౌర్జన్యంగా



బెదిరించి సంతకాలు పెట్టించుకుంటున్నారని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి సీఎం అయితే తమ నియోజకవర్గం బాగుంటుందని అనుకుంటే మీరేమో జనాలపై కక్ష కట్టారని ధ్వజమెత్తారు.ఓటేసి గెలిపించిన జనాల కాంటే మీకు ఫార్మా కంపెనీ ముఖ్యమా అని ప్రశ్నించారు. సీఎం కొడంగల్ వాసి కాదు వలస వచ్చారని విమర్శలు చేశారు. మీకు నచ్చిన వారికి కంపెనీలు అప్పజెప్పడానికే ఫార్మా కంపెనీలు పెడుతున్నారా అని నిలదీశారు.వెంటనే లగచర్ల బాధితులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పంథాలు వద్దు నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష ముఖ్యమని తెలిపారు.పేదల ఉసురు పోసుకున్న కేసీఆర్ ఇంటికి పోయారని..మీరు 11 నెలలకే పేదల ఉసురు పోసుకుంటున్నారని విమర్శించారు.సీఎం రేవంత్ అహంకారం వీడాలి..రైతులను ఒప్పించి భూములు తీసుకోవాలని డీకే అరుణ కోరారు.

### ఖమ్మంలో అరెస్టులు.. ఇప్పుడు దాడులు చేస్తారా: రాజేందర్

లగచర్ల ఘటన వెనుక కాంగ్రెస్ ప్రభుత్వ కుట్ర ఉందని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. బేషరతుగా ప్రభుత్వం బాధితులకు క్షమాపణ చెప్పి వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.దుర్మార్గంగా ప్రవర్తించి థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వ అవసరాల కోసం భూములు తీసుకోవడం వేరు కానీ బడా కంపెనీలకు అప్పజెప్పడం వెనుక మతలబు ఏంటని ప్రశ్నించారు.కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడినట్లుగా కొడంగల్ నియోజకవర్గ రైతుల పరిస్థితి ఉందని చెప్పారు.కాంగ్రెస్ నేతలే ఈ ఘటనకు స్కెచ్ వేసుకుని ఈ దాడులు చేయించారని అంటున్నారని అన్నారు.144 సెక్షన్ పెట్టి ప్రజాప్రతినిధులను అక్కడికి వెళ్లకుండా ఆపుతున్నారని ధ్వజమెత్తారు. పార్లమెంట్‌లో ప్రివిలేజ్ మోషన్ వేస్తామని అన్నారు.సీఎం రేవంత్ సోదరుడు అరాచకాలు నియోజకవర్గంలో ఎక్కువ అయ్యాయని ఆరోపించారు. నియంతలకు సందర్భం వచ్చినప్పుడు తెలంగాణ సమాజం బుద్ధి చెబుతుందని అన్నారు.రైతులకు సంకెళ్లు,థర్డ్ డిగ్రీ చేయడం కరెక్ట్ కాదని చెప్పారు.ప్రజల కన్నీళ్లు చూసినవాడు ఎప్పుడు బాగుపడరని అన్నారు.గతంలో ఖమ్మం రైతులకు సంకెళ్లు వేసిన వారికి పట్టిన గతే మీకు పడుతుందని హెచ్చరించారు. అధికారులు చట్టాన్ని పక్కన పెట్టి ఇలా చేయడం కరెక్ట్ కాదని అన్నారు.రియల్ ఎస్టేట్ బ్రోకర్ల కోసం భూములు ఇస్తే ఉరుకోమని ఈటల రాజేందర్ హెచ్చరించారు.

# మైలారదేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పేలిన బాంబు..

**సమాజ్ ఆలయ ప్రాంగణంలో చెత్త తొలగిస్తుండగా బాంబు పేలడం జరిగింది..**
**గాయల పలైన కార్మికుడు ఓ ప్రయివేట్ హాస్పిటల్ కి తరలింపు..**

ప్రజావినికిడి, (రాజేంద్రనగర్): నవంబర్ 18, రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలారదేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మార్వాడి సమాజ్ గుడి ప్రాంగణం లో ఓ కార్మికుడు రోడ్డు పక్కన ఉన్న డివైడర్ లో చెత్త తొలగిస్తుండగా ఒక్కసారిగా బాంబు పేలడం తో తీవ్ర గాయాలు పాలయ్యడు.

మైలార్దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తీవ్ర గాయాలు పాలైన సుగుణ రామ్ పూజారిని అంబులెన్స్ లో హాస్పిటల్ కి తరలించి పోలీస్ సిబ్బందికి సమాచారం ఇవ్వడం జరిగింది. పేలుడికి సంబంధించిన వివరాలను గుడి పరిసరాలలో కాబట్టి ఈ మధ్య కలం లో తరుచుగా దేవాలయ పైన జరుగుతున్న దాడులు అదె తరహాలో




దేవాలయ పరిసరాలలో జరిగిన ఈ సంగటన పై పూర్తి విచారణ జరపాలని ప్రతి ఒక కోణం లో దారియాప్తు చేయాలి పూర్తి వివరానా తెలుసుకోవాల్సింది సిఐ పోలీస్ సిబ్బందితో మాట్లాడడం జరిగింది.



## నర్కుడ చెరువులో చేప పిల్లలను వదిలిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..





ప్రజావినికిడి, (శంషాబాద్): నవంబర్ 18, శంషాబాద్ మండల పరిధిలోని నర్కుడగ్రామ చెరువులో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేప పిల్లలను వదిలారు. చేప పిల్లల పెంపకం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తుందన్నారు. ఇందులో భాగంగా చేప పిల్లలను చెరువులో వదలడం జరిగిందన్నారు. శంషాబాద్ మండలంలో 1 లక్ష 38 వేలు ,3 లక్షల 13 గండిపేట చేప పిల్లనూ చేరువు లలో వదలడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి నీరటి తన్వి రాజు,మాజీ సర్పంచ్ లు, మండల పార్టీ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గాయత్రి నగర్ శ్రీ చైతన్య లో వైద్య శిబిరం





శ్రీ చైతన్య స్కూల్ గాయత్రి నగర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో నిర్వహించే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా హెల్ది ఇండియా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ మ్యాక్సీవిజన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారిచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన డిబేట్ డ్రాయింగ్ పోటీలను కూడా నిర్వహించామని ప్రిన్సిపల్ సాయి గీత గారు చెప్పారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏజీఎం సతీష్ గారు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనాన్ని విద్యార్థిని విద్యార్థులు అలవర్చుకోవాలని పోషకాహారాలు ఉండే ఆహారాన్ని విద్యార్థులు తీసుకోవాలని సూచించారు వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు ప్రిన్సిపల్ సాయి గీతా మాట్లాడుతూ, విద్యార్థులకు ఆరోగ్య విషయాలపై అనేక రకాల సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవీందర్ రెడ్డి అకాడమిక్ కోఆర్డినేటర్ రఘు వంశీ డీన్ నవీన్ ఏవో భాస్కర్ ప్రోగ్రామ్ ఇన్చార్జి స్వప్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక శక్తి గొప్పదనం గ్రహించాలి..

**మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఎన్.నవీన్ కుమార్ రెడ్డి..**

**జానంపేటలో భవాని మాత దేవాలయానికి రూ. 4లక్షల 4వేల 444 భారీ విరాళం..**


ప్రజావినికిడి,(షాద్ నగర్): సమాజంలో ప్రతి పౌరుడు ఆధ్యాత్మిక గొప్పదనాన్ని గ్రహించాలని



అప్పుడే జీవితం ప్రశాంతంగా ఉంటుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఎన్. నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. పట్టణంలోని జానంపేట ప్రాంతంలో నూతనంగా భవాని మాత దేవాలయాన్ని పునర్నిర్మాణం చేపడుతున్న క్రమంలో స్థానిక బిఆర్ఎస్ కౌన్సిలర్ బచ్చలి నరసింహ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్,యాదగిరి, మంగ కృష్ణ, స్థానిక బిఆర్ఎస్ లీడర్ సాదిక్ తదితరులు స్థానిక ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిని ప్రత్యేకంగా కలుసుకున్నారు. స్థానికుల అభీష్టం మేరకు దేవాలయ పునర్నిర్మాణం కార్యక్రమం కోసం తన వంతుగా 4లక్షల 4వేల 444 రూపాయల విరాళాన్ని ప్రకటించారు.ఆలయ అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషిస్తానని నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ బచ్చలి నరసింహులు మాట్లాడుతూ ఆలయాల నిర్వహణకు నూతన నిర్మాణాలకు తనవంతు కృషిగా నియోజకవర్గంలో పెద్ద ఎత్తున కృషి చేస్తున్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని అన్నారు.సమాజంలో బడి,గుడి గొప్పదని ఆ రెండింటికి తనవంతు సహకారం చేస్తున్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి,ఆయన కుటుంబ సభ్యులకు బచ్చలి నరసింహ ధన్యవాదాలు తెలిపారు..

## ఆక్రమణలను కూల్చిన హైడ్రా

హైదరాబాద్, నవంబర్ 18ప్రజావినికిడి :
రాష్ట్రంలో హైడ్రా కూల్చివేతలు మళ్లీ కొనసాగుతున్నాయి. సంగారెడ్డి జిల్లాలో సోమవారం ఉదయం మరిన్ని కూల్చివేతలను మొదలుపెట్టాయి. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని వందనపురి కాలనీలో 848 సర్వే నంబర్‌లో ఉన్న నిర్మాణాన్ని నేలమట్టం చేశాయి. భారీ యంత్రాలతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు అమీన్‌పూర్



పరిధిలోని పలు నిర్మాణాన్ని కూల్చివేశారు. ఈ క్రమంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా ఉండేందుకు సమీపంలో పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు. కాగా, రహదారిని కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారని కాలనీవాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకున్నట్లు హైడ్రా అధికారులు చెబుతున్నారు.

# లంచం ఎందుకు? అవినీతి ఎందుకు?

**అని అధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీల వారిని ప్రశ్నిస్తున్న పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ.**







ప్రావినికిడి,(హైదరాబాద్):
ప్రతి ఒక్కరూ ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎదగాలి.అదే సమయంలో ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్య, వైద్యము అందుబాటులో ఉండాలి అలాగే న్యాయము కూడా ప్రతి ఒక్కరికి లభించాలి. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా, స్వతంత్రంగా, హక్కులతో, బాధ్యతాయుతంగా, అర్హతలతో జీవించాలి.అయితే ప్రస్తుతము 98% మంది ప్రజలు ఎందుకు అప్పుల పాలవుతూ,అప్పుల నుంచి బయటపడలేక, నాణ్యమైన జీవితాన్ని గడపలేక,ఎవరికీ చెప్పుకోలేక,వివక్షకు గురై,కొందరు ప్రజలు బలవన్ మరణాలకు పాల్పడనీకె అధికార, ప్రతిపక్ష పార్టీల వారు కారకులు కాదా? అని నిగ్గదీసి ప్రశ్నిస్తున్న పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధ్యక్షుడు సదానంద రెడ్డి. ఈ రాజకీయ పార్టీల వారు ఎందుకోసం ఉన్నారు? ఎవరి కోసం ఉన్నారు? అని అంటూ! వీరు ప్రజల కోసం లేరా! అనే అనుమానాన్ని సదానంద రెడ్డి వ్యక్తపరుస్తున్నాడు.

దాదాపుగ 99% ప్రజలు నీతికి,అవినీతికి భేదము తెలుసుకోలేని స్థితికి చేరిపోవటం, నిజంగా అత్యంత విచారకర విషయమే కాక,దుఃఖించదగ్గ విషయంగా చెప్పుకోవాలి.దీనికి కారణం మన ప్రభుత్వాలు కాదా!.

కావున ప్రజలారా! మన ప్రభుత్వాలను మరియు అన్ని రాజకీయ పార్టీలను ప్రశ్నించండి.అవినీతి సొమ్ము, ఎవరికి మంచి చేస్తుందని.ఎవరిని ఉద్ధరిస్తుందని. ముఖ్యంగా మన బిడ్డలకు మంచి చేస్తుందా? అని అడగండి,పాలకులు, అధికారులు, నాయకులు,రాజకీయ నాయకులు, మేధావులు,విశ్లేషకులు, విమర్శకులు, సంఘసంస్కర్తలు, మీడియా మిత్రులు, వ్యాపారస్తులు, వ్యవసాయదారులు, భిక్షాటకులు, దేశద్రిమ్మరులు, అర్చకులు, పండితులు,కాయ కష్టం చేసేవారు ఇలా ఉన్న వారందరూ "ప్రజలే" అనే భావనతో పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధ్యక్షులు సదానంద రెడ్డి నీతి,అవినీతి గురించి మాట్లాడుతున్నారు.

మనము ఒకరికి తెలియకుండా ఒకరము మోసగించుకుంటున్నాము మోసపోతున్నాము. దీని కారణంగా మనమందరము కల్తీ మనుష్యులముగా మిగులుతున్నాము మరియు మారుతున్నాము.ఇది మన వ్యక్తిత్వం పై ఎంతగానో ప్రభావం చూపుతున్నది. అంతేకాక దేశద్రోహం, ప్రజా ద్రోహం లాంటి వాటికి ఆస్కారం ఇచ్చే వారిగా మిగిలిపోతున్నాము. ఇదేనా మన సంస్కారం,వ్యక్తిత్వం మరియు మానవత్వం.ప్రపంచంలో మనము 67% అవినీతివంతమైన జీవితానికి పడిపోయాము.అంటే మన జీవితాలు,ఎంత దారుణంగా తయారయ్యాయో దీనిని బట్టి అర్థమవుతున్నది. ఇలాగే మన జీవితాలు కొనసాగితే, మునుముందు మన భవిష్యత్తు,ఆగోమ్య గోచరంగా తయారై, నరక కూపంలోకి మనకు మనమే నెట్టి వేసుకుంటాము. కావున పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధ్యక్షుడు సదానంద రెడ్డి గారు మీడియా ముఖంగా ప్రజల తరపున చెప్పేది ఏమంటే, "జపాన్" చిన్న దేశమైనా నీతివంతంగా జీవించడంలో ప్రపంచంలోనే మొదటి స్థానంలో నిలబడ్డది. అలా చిన్న దేశమైన జపాన్ నీతివంతంగా, ఆదర్శవంతంగా జీవిస్తున్నప్పుడు, మనము ఎందుకు నీతివంతంగా, ఆదర్శవంతంగా, ధర్మబద్ధంగా జీవిస్తూ, కరుణవైపు పోలేక పోతున్నాము. ఒక్కసారి ఆలోచించండి. మనమూ మనుష్యులమే,కావున మానవత్వం,మానవ విలువలు,మానవ సంబంధాలతో జీవించేందుకు కావలసిన ఆత్మీయతా పరిస్థితులను,ఎవరికి వారిమే సృష్టించుకొని, ముందుకు పోవాలని కోరుతున్నాను.ఓం శాంతి,శాంతి, శాంతిహీ!! కావున అందరూ ఆలోచించండి.అని ఆయన అన్నారు.

# జైపూరి కాలనీ లో నూతన శ్రీ సిద్ధార్థ మోడల్ హైస్కూల్ ప్రారంభోత్సవం..





ప్రజావినికిడి,(నాగోల్):
క్రమశిక్షణ పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారు.అని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ అన్నారు.
నాగోల్ డివిజన్ పరిధిలో నూతన శ్రీ సిద్ధార్థ మోడల్ హైస్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమం కి ముఖ్య అతిథిగా హాజరైన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.విద్యార్థులకు నాణ్యతమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులను కోరారు.విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 65.02 శాతం పూర్తియిన ఇంటింటి కుటుంబ సర్వే.. ములుగు జిల్లా టాప్

నవంబర్ 18ప్రజావినికిడి :
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన(%ఝుర్వ జవఅంబం%) ఇంటింటి సర్వే కార్యక్రమం కొనసాగుతోంది.ఈ ప్రక్రియ రాష్ట్రవ్యాప్తంగా ఎంతమేరకు పూర్తి అయ్యింది అనే వివరాలు ప్రభుత్వం రోజు వారిగా వెల్లడిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, విద్యా,ఉద్యోగ, రాజకీయ, కుల సర్వే సోమవారం వరకు 65.02 శాతం పూర్తయిందని తెలిపింది. దీని ప్రకారం ఎన్యూమరేటర్లు 75,75,647 నివాసాల్లో సర్వేను ముగించారు.ఇందులో అత్యధికంగా



ములుగు జిల్లాలో 95.3 శాతం సర్వే పూర్తయ్యి మొదటి స్థానంలో ఉండగా.. నల్గొండ జిలా 89.1 శాతం సర్వే పూర్తి చేసుకొని రెండవ స్థానంలో ఉంది. ఇక జనగామ(జిల్లా 86 శాతం సర్వే పూర్తి చేసుకొని మూడో స్థానంలో నిలివగా.. గ్రేటర్ పరిధిలో 44.3 శాతం మాత్రమే సర్వే పూర్తయ్యి చివరి స్థానంలో ఉంది. కాగా ప్రభుత్వం గవర్నమెంట్ స్కూళ్లలోని టీచర్లను సమగ్ర సర్వే విధులు నిర్వర్తించడానికి ఎన్యూమరేటర్లుగా నియమించింది. ఎన్యూమరేటర్లు ఉదయం పిల్లలకు పాఠాలు బోధించి మధ్యాహ్నం వేళ ఈ సర్వేలో పాల్గొంటున్నారు. ఈ నెల 6 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటి సర్వేను ప్రారంభించగా.. తొలుత ఇండ్లకు స్టిక్కర్లు అంటించారు. తర్వాత ఈ నెల 9 నుంచి వివరాల నమోదును ప్రారంభించారు.

**Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613**

# మామునూర్ ఎయిర్ పోర్ట్ ను అంతర్జాతీయస్థాయిలో అభివృద్ధి చేస్తాం

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి..

ప్రజావినికిడి,(హైదరాబాద్):
ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల చిరకాలవాంఛ అయిన మామునూర్ ఎయిర్ పోర్ట్ ను యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.సోమవారం రోజు సచివాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడిన మంత్రి మామునూర్ ఎయిర్ పోర్ట్ కు అడ్డంగా మారిన 150 కిలోమీటర్ల జీఎమ్మార్ నిబంధనను ఉపసంహరించుకునేలా చేసేందుకు అనేక సమావేశాలు నిర్వహించి ఒప్పించినట్టు మంత్రి తెలిపారు.ఈ నెల 6వ తేదిన ఏవియేషన్, రెవెన్యూ అధికారులతో సమావేశమై ఎయిర్ పోర్ట్ కు కావాల్సిన.. 280.30 ఎకరాల భూమి లో 253 ఎకరాలను రైతుల నుంచి సేకరించాల్సి ఉన్నందున.. ఈ భూసేకరణపై అంచనాలు రూపొందించి కేబినెట్ లో ఆమోదం పొందేలా చేశామని తద్వారా 205 కోట్ల రూపాయలు కేటాయించినట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీడియాకు తెలిపారు.
వరంగల్ జిల్లా మామునూర్ ఎయిర్ పోర్ట్ గురించి దశాబ్ధాలుగా వింటున్నామని, బీఆర్ఎస్ ప్రభుత్వం సైతం అదిగో మామునూర్, ఇదిగో మామునూర్ ఎయిర్ పోర్ట్ అంటూ ఊరించిందని కానీ ఒక్క ఇటుక వెయ్యలేదని ఆయన ఆరోపించారు.
అట్లాంటి ఎయిర్ పోర్ట్ ను రాబోయే 8 నెలల కాలంలో ప్రారంభం చేయబోతున్నామని ఆయన చెప్పారు. మొదటి దశలో మామునూర్ ఎయిర్ పోర్ట్ ను స్మాల్ ఎయిర్ క్రాఫ్ట్ రాకపోకలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు, మాస్టర్ ప్లాన్ తయారీ, ఎయిర్ పోర్ట్ డెవలప్ మెంట్ చేసేందుకు 8 నెలల పూర్తవుతుందని చెప్పిన ఆయన రెండవ దశలో రోజంతా ఇంటర్ నేషనల్ విమానాలు (పెద్ద విమానాల-ఏ320, బి737) కార్గో విమానాల ఆపరేషన్ చేయడానికి రానున్న 1 సంవత్సరం 6 నెలల్లో అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని.. దీనికి సంబంధించి ఇప్పటికే ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నుంచి ఆదేశాలు వచ్చాయని ఆయన ప్రకటించారు.
ఎయిర్ పోర్ట్ విస్తరణకు అవసరమైన 253 ఎకరాల భూసేకరణకు రూ. 205 కోట్ల రూపాయలను విడుదల చేస్తూ ఇచ్చిన జీఓ ను మీడియా ప్రతినిధులకు అందించారు. ఈ ఎయిర్ పోర్ట్ ను భవిష్యత్తులో అంతర్జాతీయస్థాయి విమానశ్రయంగా తీర్చిదిద్దుతామని చెప్పారు.
తిరుపతి, విజయవాడ, ఢిల్లీ, ముంబాయి, బెంగళూరు) ప్రాంతాలకు ప్రయాణికులను తీసుకెళ్లేందుకు పెద్ద విమానాలను నడిపే విధంగా ఎయిర్ పోర్ట్ ను అభివృద్ధి చేస్తామని చెప్పిన ఆయన.. రాబోయే రోజుల్లో భద్రాద్రి కొత్తగూడెం, రామగుండం గ్రీన్ ఫీల్డ్ ఏయిర్ పోర్టులకు వీలైనంత త్వరగా అనుమతులు సాధించి నిర్మాణం చేపడతామని చెప్పారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే పౌరవిమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో చర్చించామని వారుకూడా సానుకూలంగా స్పందించారని మంత్రి గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీ పదేండ్లలో సాధించని ఎయిర్ పోర్టులను నాలుగేండ్లలో సాధించి చూపిస్తామని మంత్రి తెలిపారు.

### హైదరాబాద్-విజయవాడ రహదారి అభివృద్ధి

విజయవాడ (ఎమ్ ఎచ్-65) విస్తరణ పనులు చేపట్టాలని నేను అడిగిన వెంటనే కేంద్రమంత్రివర్యులు నితిన్ గడ్కరీ 6 వరుసల ఎక్స్ ప్రెస్ హైవేను మంజూరీ చేశారని చెప్పారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ప్రస్తుతం దానికి సంబంధిన డి పి ఆర్ పూర్తయ్యే స్టేజీలో ఉందని.. డి పి ఆర్ పూర్తయిన వెంటనే జనవరి లేదా ఫిబ్రవరిలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. దీంతో హైదరాబాద్ విజయవాడ మధ్య ప్రయాణం మరింత మెరుగవుతుందని, ప్రయాణ సమయం తగ్గుతుందని తద్వారా విమానాల్లో వెళ్లే ప్రయాణికులు సైతం రోడ్డు మార్గంలో వెళ్తారని ఆయన వెల్లడించారు.
హైదరాబాద్ - భూపాలపట్నం --163 పరిధిలో నిర్మిస్తున్న ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులను ఆగష్టు 2018లో శంకుస్థాపన చేశారని.. గత ప్రభుత్వంలో కేవలం 30 % పనులనను మాత్రమే పూర్తిచేశారని.. హైదరాబాద్ అభివృద్ధి చేసినమని చెప్పుకు తిరిగే బీఆర్ఎస్ నాయకులు నాలుగున్నరేండ్లలో ఉప్పల్ ఫ్లైఓవర్ ను ఎందుకు పూర్తి చేయలేకపోయారని ఆయన ప్రశ్నించారు. వర్షాలు పడి రోడ్డు ప్రమాదాల్లో అనేకమంది చనిపోవడం, క్షతగాత్రులై ఇబ్బందులు పడుతుంటే నాలుగున్నరేండ్లు ఏం చేశారని ఆయన నిలదీశారు.%జు%మేం వచ్చిన తర్వాత పనులు చేయని సంస్థను ఫోర్ క్లోజ్ చేసి కొత్తగా పనులు ప్రారంభించామని ఇప్పటికే పది నెలల్లోనే 50% పనులను పూర్తి చేశామని ఆయన చెప్పారు.ఉప్పల్ చౌరస్తా నుంచి సిపి ఆర్ ఐ (సెంట్రల్ పవర్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్) నారపల్లి వరకు దాదాపు 5 కిలోమీటర్లు ఉన్న ఫ్లైఓర్ నిర్మాణంలో మేడిపల్లి నుంచి సిపి ఆర్ఐ వరకు ఫ్లైఓవర్ నిర్మాణం దాదాపు పూర్తయ్యిందని ఆయన చెప్పారు. ఉప్పల్ నుంచి మేడిపల్లి వరకు ఫ్లైఓవర్ పూర్తి కావడానికి ఒకటిన్నర సంవత్సరం పడుతుంది చెప్పిన మంత్రి..ఇప్పటి వరకు ఫ్లైఓవర్ క్రింద 4 వరుసల రహదారిని 2 కిలోమీటర్ల మేర రోడ్డు వేసి ప్రజలను ఇబ్బందుల నుంచి దూరం చేశామని చెప్పారు.ఇంకా బీటీ చేయాల్సి ఉందని. వచ్చే మార్చి నెలకల్లా సర్వీస్ రోడ్లను పూర్తి చేస్తాం. శ్రీశైలం ఏరియాలో ఎలివెటెడ్ కారిడార్ రోడ్డు అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని..కేంద్రం ఆమోదం తెలిపితే అద్భుతమైన జాతీయ రహదారి రాష్ట్ర ప్రజలకు అందుబాటులోకి వస్తుందని ఆయన తెలిపారు చత్రపతి శివాజీ మహారాజ్ ప్రయాణించిన రోడ్డును జాతీయ రహదారిగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన తెలిపారు.

### దక్షిణ భాగం రాష్ట్రమే నిర్మిస్తుంది.

ఆర్ఆర్ఆర్ (రీజినల్ రింగ్ రోడ్డు) ను 2017-18 లో ప్రారంభించారని, ఇప్పటిదాక ఒక్క పనిని కూడా మొదలు కాలేదని.. హైదరాబాద్ అభివృద్ధికి,తెలంగాణ అభివృద్ధికి సూపర్ గేమ్ ఛేంజర్ లాంటి ఆర్ఆర్ఆర్ ను నిర్లక్ష్యము చేసినవారు రెండు బ్రిడ్జులు కట్టి మేమే



హైదరాబాద్ నిర్మాతలమని చెప్పుకు తిరిగడం వారికే చెల్లిందని ఆయన ఎద్దేవా చేశారు.వారు పదేండ్లలో కేంద్రంతో మాకేం అని అన్న రీతిలో వ్యవహరించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.దీనివల్ల రాష్ట్ర అభివృద్ధి వెనకబడ్డదని.. రాజకీయాల్లో ఈగోలకు తావులేదని ఆయన తేల్చిచెప్పారు. మనమంతా ప్రజల కోసం పనిచేస్తున్నామని.. జవాబుదారిగా ఉండాలని ఆయన చెప్పారు ఆర్ఆర్ఆర్ రోడ్డు నిర్మాణం మొదట కేంద్రమే నిర్మిస్తుందని చెప్పారు. కానీ ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం.. పూర్తిస్థాయిలో క్లారిటీ మరియు కమిట్ మెంట్ ఇవ్వలేదు. దీంతో పనులు ఆలస్యం జరిగితే రాష్ట్ర అభివృద్ధికి ఆటంకం జరుగుతుందనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వమే ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం స్వయంగా నిర్మించాలనుకుంటున్నాం.ఈ రోడ్డును 6/8 లేన్స్ లో ఎక్స్ ప్రెస్ హైవే తరహాలో (ఢిల్లీ %-% ముంబాయి ఎక్స్ ప్రెస్ వే, ముంబయి-నాగపూర్ ఎక్స్ ప్రెస్ వే, చెన్నై-కన్యాకుమారి ఎక్స్ ప్రెస్ వే,గుజరాత్ స్టేట్ రీజినల్ రింగ్ రోడ్డు)నిర్మించిన ప్రమాణాలతో ఆర్ ఆర్ ఆర్ దక్షిణ భాగం నిర్మించిందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం.ఆర్ ఆర్ ఆర్ దక్షిణ భాగం.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఫోర్త్ సిటీకి, ఎయిర్ పోర్ట్ కు కనెక్టివిటీ కల్పిస్తుంది. దీంతో ఆయా ప్రాంతాలు సాఫ్ట్ వేర్, హార్డ్ వేర్,లాజిస్టిక్, మ్యాన్ ఫ్యాక్చరింగ్ ఇండస్ట్రీస్,రియల్ ఎస్టేట్ రంగాలు అభివృద్ధి చెందుతాయని మంత్రి చెప్పారు.అన్ని అనుకున్నట్లుగా జరిగితే వచ్చే నెలలోనే టెండర్లు పిలుస్తామని చెప్పిన ఆయన.. రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగం అలైన్ మెంట్ అధ్యయనం ప్రతిపాదించడం కోసం స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ ఆధ్వర్యంలో ఒక ఆఫీసర్స్ కమిటీని నియమించడం జరిగింది.ఈ కమిటీ మొదటి సమావేశం ఇప్పటికే పూర్తయ్యింది. అంతేకాదు,రీజినల్ రింగ్ రోడ్డు ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ యూనిట్ ఏర్పాటు చేశామని దీనికి ప్రాజెక్ట్ డైరెక్టర్ గా ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రెటరీ శ్రీమతి దాసరి హరిచందన,ఐఏఎస్ ను నియమించినట్టు మంత్రి తెలిపారు.ప్రభుత్వం రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగ నిర్మాణానికి,డీపీఆర్ ప్రిపరేషన్,కోసం టెండర్లు పిలవడానికి ఆదేశాలు జారీ చేసింది.ఇందులో టెక్నికల్ అడ్వైజరీ, ఫైనాన్షియల్ అడ్వైజరీలు ఉంటారని మంత్రి తెలిపారు. ఎంపిక చేసిన డీపీఆర్ కన్సల్టెంట్స్ ఫీల్డ్ సర్వే చేసి అలైన్ మెంట్ ను ప్రతిపాదిస్తారు. ఇందులో ఎన్ని లేక్స్ ఉన్నాయి,ఎంత ఎత్తులో రోడ్డు నిర్మాణం చేయాలి,ఎంత ఫారెస్ట్ భూములు ఉన్నాయి, ఎంతమంది రైతుల నుంచి భూసేకరణ చేయాలి వంటి అంశాలను కులంకుషంగా అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదికను సమర్పిస్తారని తెలిపిన మంత్రి..ఫైనాన్సియల్ అడ్వైజర్ రోడ్డు నిర్మాణానికి కావల్సిన నిధులను సమకూర్చుకోవడానికి వరల్డ్ బ్యాంకు జైకా, ఏడిబీ (ఎషియన్ డెవలప్ మెంట్ బ్యాంకు) మొదలైన ఆర్థిక సంస్థలతో సంప్రదింపులు జరుపుతున్నట్టు తెలిపారు.
ఇక ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం ఇప్పటి వరకు 94% భూసేకరణ పూర్తి చేశామని. వాస్తవానికి 80% భూసేకరణ పూర్తయితే టెండర్లు పిలవవచ్చు కానీ..ఎన్ ఎచ్ ఏ ఐ ఇప్పటి వరకు టెండర్లు పిలవలేదు మరియు భూసేకరణకు సంబంధించిన పరిహారం ఇంకా ఫైనల్ చేయలేదని ఆయన తెలిపారు.భూసేకరణ పరిహారం విషయంలో రైతులకు నష్టం జరగకుండా.. మానవీయ కోణంలో వ్యవహరించాలని ముఖ్యమంత్రి ఇప్పటికే అధికారులకు సూచించారు. నిబంధనల ప్రకారం ఎంత ఎక్కువ పరిహారం వస్తుందో అంత రైతులకు దక్కేలా ప్రయత్నిస్తున్నాం.. రైతులు ఎవ్వరు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అన్ని అంశాల్లోఎన్ ఎచ్ ఏ ఐ కి పూర్తి సమాచారం, సహకారం అందిస్తున్నాం.ప్రాజెక్టు నిర్మాణం ఇక వాళ్ల చేతుల్లోనే ఉంటుంది. రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగం కొరకు 1895 హెక్టార్ల భూమి సేకరణ చేయవలసి ఉండగా ఇప్పటిదాక 1862 హెక్టార్ల భూమి కొరకు 3 (డి) నోటిఫికేషన్ జారీ చేయడం జరిగింది. 1320 హెక్టార్లకు డ్రాఫ్ట్ అవార్డుల ప్రిపరేషన్ జరిగింది.అలా7 427 హెక్టార్ల భూమికి అవార్డు ఎంక్వైరీ జరుగుతున్నది. 94 హెక్టార్ల భూమి వివిధ దశల్లో కోర్టు కేసుల్లో ఉంది.ఇవన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసి ఎన్ హెచ్ఏ ఐ కి అప్పగిస్తమని మంత్రి తెలిపారు.

### మాది అభివృద్ధి వాళ్లది ఫక్తు రాజకీయం

మేం తెలంగాణను ఎట్లా అభివృద్ధి చేయాలో అని ప్రణాళికలు వేసుకొని ప్రయత్నాలు చేస్తుంటే.. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతీదాన్ని రాజకీయం చేస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. వరంగల్ జిల్లా పర్యటనలో గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దాదాపు 4 వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారని చెప్పారు.
కలెక్టర్ పై దాడి గురించి విలేకర్లు అడిగిన ప్రశ్న కు బదులిస్తూ.. రైతుల ముసుగులో బీఆర్ఎస్ లీడర్లు, కార్యకర్తలు కలెక్టర్ పై దాడి చేయడం హేయమైన చర్య అని ఆయన ఖండించారు.
ఇలానే దాడి చేస్తే అనాడు కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసేవాళ్ళా అని ప్రశ్నించారు. రేప్ కేసులో ఉన్న రౌడీ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఐఏఎస్ పై దాడులు చేస్తుంటే.. ఖండించాల్సింది పోయి మా కార్యకర్తేనని సిగ్గులేకుండా కేటీఆర్ స్టేట్మెంట్లు ఇస్తున్నాడని మండిపడ్డారు. అరెస్టుల చట్టం తనపని తాను చేసుకుంటూ వెళ్తోందని మాది అంబేద్కర్ రచించిన రాజ్యంగం ఫాలో అయ్యే పార్టీ అని అందుకే ప్రతీది చట్ట ప్రకారం జరుగుతుందని తెలిపారు.వారిది కేసిఆర్ రాజ్యాంగమని అందులో న్యాయం, ధర్మం,చట్టం ఉండదని వాళ్లకు నచ్చకపోతే జైలుకు పోయే పరిస్థితులను మనం కళ్లారా చూసామని ఆయన చెప్పారు.నేను ఎమ్మెల్యే - ఎంపీగా ఉన్నపుడు కేసీఆర్ నన్ను అనేకసార్లు హౌస్ అరెస్టు చేశారు. ఇక కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ప్రజలు పదవులు ఇచ్చింది ఢిల్లీలో ఉండి రాష్ట్రానికి మేలు చేయడానికా? గల్లీలో ఉండదానికా? అని ఆయన ప్రశ్నించారు. కిషన్ రెడ్డి కి దమ్ముంటే నల్గొండలో మూడు నెలలు పడుకొని కాళ్ళు చేతులు వంకలు కాకుండా హైదరాబాద్ వాస్తరా అని ఛాలెంజ్ చేశారు.? కిషన్ రెడ్డికి ఢిల్లీలో దోమల భాధకు తట్టుకోలేక హైదరాబాద్ లో ఉంటున్నారని ఎద్దేవా చేశారు.బాషీర్ భాగ్ లో రైతుల పై చంద్రబాబుతో కలిసి కేసీఆర్ కాల్పులు జరిపించి ఇప్పుడు రైతులపై దొంగ ప్రేమ ఒలకబోస్తున్నారని ఆయన ఆరోపించారు. 80వేల పుస్తకాలు చదివిన కేసీఆర్ మూసీ శుద్ధీకరణ వద్దు ప్రకటన చేయగలరా అని ప్రశ్నించారు.

### -తెలంగాణ తల్లి విగ్రహ పనులను పరిశీలించిన మంత్రి



అనంతరం సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి డిసెంబర్ ఫస్ట్ వీక్ లో పనులు పూర్తి చేసేలా అధికారులకు దిశానిర్దేశం చేశారు. లక్షలమంది సాక్షిగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని చెప్పిన మంత్రి తెలంగాణ ప్రజల బాగుకోసం అహర్నిశలు శ్రమిస్తున్నామని చెప్పారు.వారి ఆశీర్వాదం ఉంటే ఏ పక్షం కాంగ్రెస్ పార్టీ ని ఏం చేయలేవని వచ్చే ఇరవై ఏండ్లు కాంగ్రెస్ పార్టీదేనని తేల్చిచెప్పారు. అనంతరం నిర్మాణ పనులను క్షుణ్ణంగా పరిశీలించిన మంత్రి నిర్మాణంలో వాడుతున్న మెటీరియల్ గురించి అడిగి తెలుసుకున్నారు. పనులు నాణ్యతగా ఉండేలా నిత్యం పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశం.

## కడియం శ్రీహరిని పర్వతగిరికి పంపించే వారకు నిద్రపోను

### : తాటికొండ రాజయ్య

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 18 :ప్రజావినికిడి,:
నియోజకవర్గంలో నువ్వైనా ఉండాలి.. నేనైనా ఉండాలని కాంగ్రెస్ నేత కడియం శ్రీహరి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేత తాటికొండ రాజయ్య స్పందించారు. కడియం సవాలును స్వీకరిస్తున్నానని చెబుతూ ఒక వీడియోను రిలీజ్ చేశారు. కడియం శ్రీహరి స్థానికేతరుడు అని.. ఆయన్ను పర్వతగిరి పంపించే వరకు నిద్రపోనని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో నువ్వో నేనో మిగలాలని కడియం శ్రీహరి అంటున్నాడని.. ఆయన ఎక్కడ కూడా తనకు పోటీ రాలేదని రాజయ్య అన్నారు. తాను వరుసగా నాలుగుసార్లు గెలిచానని గుర్తుచేశారు. కడియం శ్రీహరి ప్రజా నాయకుడు కాదని.. రాజకీయ నాయకుడు మాత్రమేనని విమర్శించారు. కడియం స్థానికేతరుడు అని.. ఆయన్ను తప్పకుండా తరిమికొడతానని అన్నారు. కడియం శ్రీహరి విసిరిన సవాలును స్వీకరిస్తున్నా అని తాటికొండ రాజయ్య అన్నారు. ‘ నేను ఇక్కడే పుట్టా.. ఇక్కడే పెరిగా.. ఇక్కడే ఉంటా.. రేపు ఛస్తే ఇక్కడే నన్ను బొంద



పెడతారు. ‘ అని చెప్పారు. కానీ నిన్ను స్థానికేతరుడిలాగే గుర్తిస్తారని కడియం శ్రీహరిని ఉద్దేశించి రాజయ్య పేర్కొన్నారు. ఆయన్ను పర్వతగిరికి పంపించే వరకు నిద్రపోనని స్పష్టం చేశారు. సత్యహరిశ్చంద్రుడిలా నీతిమంతుడినని కడియం శ్రీహరి డబ్బా కొట్టుకోవడం సిగ్గు చేటు అని రాజయ్య విమర్శించారు. ఆయన అనేక అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. అవినీతి తిమింగలంలా అయ్యాడని అన్నారు. ఎంపీ ఎన్నికల్లో కడియం శ్రీహరి రూ.100 కోట్లు ఖర్చు చేశారని తెలిపిన ఆయన.. ఆ 100 కోట్లు ఎక్కడివని ప్రశ్నించారు.

## గత ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేను ఎందుకు బయటపెట్టలేదు?: పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

### బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నామన్న మంత్రి ప్రతిపక్షంగా మంచి సూచనలు ఇస్తే తీసుకుంటామని వ్యాఖ్య

ప్రజావినికిడి,(హైదరాబాద్):
గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల క్రితం చేసిన సమగ్ర కుటుంబ సర్వేను ఎందుకు బయట పెట్టలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు. కులగణనపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలను ఆయన తిప్పికొట్టారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం సరిదిద్దుతోందన్నారు. ప్రతిపక్షంగా మంచి సూచనలు ఇస్తే తాము స్వీకరిస్తామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో



దూరదృష్టితో కులగణన సర్వేను చేపట్టిందన్నారు. కులగణనపై ప్రతిపక్షాల ఆరోపణలు అర్థం లేనివి అన్నారు. కులగణన శాస్త్రీయంగా చేస్తున్నట్లు చెప్పారు. మనిషి ఎక్స్‌రే మాదిరిగా సర్వే జరుగుతోందన్నారు. తమ ప్రభుత్వం ఏ పనిని కూడా కక్ష పూరితంగా చేయడం లేదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలోని నేతలు చేసిన అక్రమాలపై చట్టపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# భయంకర విలన్లపై నయన్ ఊచకోత


సౌత్ ఇండియా లేడీ సూపర్ స్టార్, హీరో ధనుష్ మధ్య నడుస్తోన్న ఇష్యూ ఇప్పుడు కోలీవుడ్ లో హాట్ టాపిక్ అయ్యింది. నయనతార లైఫ్ స్టోరీకి సంబందించిన డాక్యుమెంటరీ ఫిల్మ్ తాజాగా నెట్ ఫ్లిక్స్ లో రిలీజ్ అయ్యింది. ఈ డాక్యుమెంటరీలో విగ్నేష్ శివన్ దర్శకత్వంలో విజయ్ సేతుపతి, నయనతార జంటగా నటించిన 'నేను రౌడీనే' సినిమాకి సంబందించిన ఒక చిన్న వీడియో క్లిప్ ని ఉపయోగించారు. ఈ చిత్రాన్ని హీరో ధనుష్ నిర్మించారు. తన పర్మిషన్ లేకుండా వీడియో క్లిప్ ఉపయోగించడంపై ధనుష్ నయనతారకి లీగల్ నోటీసులు పంపించారు. 10 కోట్లు పరిహారంగా ఇవ్వాలని నోటీసులో డిమాండ్ చేశాడు. దీనిపై నయనతార ఘాటుగా రియాక్ట్ అయ్యింది. ధనుష్ పైన తీవ్రంగా విమర్శలు చేసింది. ఇక నయనతార ఓపెన్ లెటర్ పై ధనుష్ అభిమానులు రియాక్ట్ అయ్యి ఆమెని టార్గెట్ చేస్తున్నారు. మరో వైపు నయనతార ఫ్యాన్స్ కూడా ధనుష్ ఫ్యాన్స్ కి సీరియస్ గానే కౌంటర్లు ఇస్తున్నారు. ఈ ఇష్యూ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా నడుస్తోంది. ఇలాంటి సమయంలో నయనతార బర్త్ డే సందర్భంగా ఆమె కొత్త సినిమా టైటిల్ టీజర్ ని రిలీజ్ చేశారు. ముందుగా ఆమె యుద్ధం ప్రకటించింది అంటూ ఒక పోస్టర్ ని మేకర్స్ ట్విట్టర్ లో షేర్ చేశారు. ఈ పోస్టర్ ధనుష్ ని ఉద్దేశించి ఆమె హెచ్చరికగా ఉందంటూ నయనతార ఫ్యాన్స్ కామెంట్స్ చేశారు. దీనికి ధనుష్ ఫ్యాన్స్




కౌంటర్లు ఇస్తున్నారు. ఇదిలా ఉంటే తాజాగా ఈ కొత్త సినిమా టైటిల్ టీజర్ రిలీజ్ అయ్యింది. 'రక్కాయి' టైటిల్ తో సెంథిల్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీ టీజర్ లో నయనతారని బిడ్డ తల్లిగా చూపించారు. ఆమె ఒక గుడిసెలో ఉంటుంది. అక్కడికి ఆమెని చంపడానికి రౌడీ మూకలు వస్తారు. గుడిసెలో బిడ్డ ఊయల్లో ఏడుస్తూ ఉంటుంది. మిరపకాయలు రోకలిలో దంచుతుంది. తరువాత బిడ్డకి పాలు పట్టి ఒక కొడవలిని వెదురు కర్రకి కట్టి బయటకొచ్చి ఎదురుగా నిలబడుతుంది. తనపై దాడి చేయడానికి వచ్చేవారిపై ఎదురుదాడి చేసి ఊచకోత కొస్తుంది. గోవింద్ వసంత పవర్ ఫుల్ ఎలివేషన్ మ్యూజిక్ తో అదిరిపోయే విజువల్స్ తో ఈ టీజర్ ఉంది. టీజర్ లో నయనతార లుక్స్ కూడా పవర్ ఫుల్ గా ఉన్నాయి. ఈ టీజర్ చూస్తుంటే పీరియాడికల్ యాక్షన్ మూవీ అని అర్ధమవుతోంది. డ్రమ్ స్టిక్స్ ప్రొడక్షన్స్, మూవీవెర్స్ ఇండియా సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. మూవీ టీజర్ ద్వారా రక్కాయితో నయనతార ఏదో పెద్ద టార్గెట్ వేసిందని అర్ధమవుతోంది

# శబ్దం మొదలైంది

ప్రజావినికిడి,(సినిమా):
విలక్షణ నటుడు విలక్షణ దర్శకుడు నిత్య ప్రయోగశీలి డాక్టర్ పిసి ఆదిత్య దర్శకత్వంలో శబ్దం సినిమా చిత్రీకరణ మొదలుపెట్టారు. చంద్ర ఆదిత్య ఫిలిం ఫ్యాక్టరీ సమర్పణలో క్రౌడ్ ఫండింగ్ సిస్టంలో శబ్దం ఫస్ట్ లుక్ ను మీడియాకు సోమవారం రోజున రిలీజ్ చేశారు.శబ్దం దృశ్యం కలిస్తేనే సినిమా కానీ ఈ ప్రయోగంలో శబ్దం ప్రతి ఫ్రేమ్లో ప్రత్యేకంగా వినిపిస్తుంది.దర్శకుడు పిసి ఆదిత్య ఫిల్ మేకింగ్ శబ్దం ముందు తర్వాత అని చెప్పుకునేలా ఉంటుంది అన్నారు.ఇంతకాలం అవార్డులు రివార్డులు దిశగా ఆలోచించిన ఆదిత్య శబ్దంతో తన సినీసైలిని మార్చుకొని ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. అది ఎలా ఏమిటి అన్నది ప్రస్తుతానికి సస్పెన్స్ అన్నారు. త్వరలో మరిన్ని విశేషాలను మీడియా ముఖంగా తెలియజేస్తామని డాక్టర్ పిసి ఆదిత్య తెలిపారు.






# అంతా పూర్తి 'సంక్రాంతికి వస్తున్నాం'

వెంకటేష్ హీరోగా ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి హీరోయిన్స్‌గా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది. వచ్చే ఏడాది జనవరిలో సంక్రాంతి కానుకగా రాబోతున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం అరకులో జరుగుతోంది. ఒకటి రెండు రోజుల్లో షూటింగ్ కార్యక్రమాలు పూర్తి కానున్నట్లు సమాచారం అందుతోంది. మరో వైపు పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ దాదాపుగా పూర్తి అయినట్లుగా సమాచారం అందుతోంది. ఈ మధ్య కాలంలో ఇంత ఫాస్ట్‌గా ఒక స్టార్ హీరో సినిమా పూర్తి కావడం ఇదే ప్రథమం అంటూ సినీ వర్గాల వారు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమాను నిర్మిస్తున్న దిల్ రాజు విడుదల విషయంలో మొదట కాస్త వెనుక ముందు ఆడడం జరిగిందట. దిల్ రాజు బ్యానర్‌లోనే రూపొందుతున్న గేమ్ ఛేంజర్ సినిమాను సంక్రాంతికి విడుదల చేయబోతున్నారు, రెండు సినిమాలకు థియేటర్లను సర్దుబాటు చేయడం కష్టం అవుతుందనే ఉద్దేశ్యంతో వెంకటేష్, అనిల్ రావిపూడి సినిమాను కాస్త ఆలస్యంగా విడుదల చేయాలని భావించాడట. కానీ దర్శకుడు అనిల్ రావిపూడి మాత్రం టైటిల్ కి తగ్గట్లుగా సంక్రాంతికి వస్తేనే బాగుంటుంది అంటూ పట్టుబట్టి మరీ దిల్ రాజును ఒప్పించాడనే వార్తలు వస్తున్నాయి. దిల్ రాజు అయిష్టంగానే సంక్రాంతికి వస్తున్నాం సినిమాను సంక్రాంతికి విడుదల చేయడానికి ఓకే చెప్పాడట. అనిల్ రావిపూడి సినిమాపై చాలా నమ్మకంగా ఉన్నారు. వెంకటేష్ కి కమర్షియల్ హిట్ పడి చాలా కాలం అయింది. గత సంక్రాంతికి సైంధవ్ సినిమాతో వచ్చిన వెంకటేష్ డిజాస్టర్‌ను చవిచూశారు. అందుకే ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి.

# అందానికి ఆనవాలు ఆషికా రంగనాథ్!

ఒకప్పుడు తెలుగు తెరపై బాలీవుడ్ భామల జోరు ఎక్కువగా కనిపించేది. ఆ తరువాత కాలంలో తమిళ... మలయాళ బ్యూటీల సందడి పెరుగుతూ వెళ్లింది. ఇక ఈ మధ్య కాలంలో కన్నడ సీమ నుంచి టాలీవుడ్ కి పరిచయమనవుతున్న అందగత్తెల సంఖ్య కూడా పెరుగుతూ పోతోంది. అలా కన్నడ నుంచి తెలుగు తెరపైకి వచ్చిన భామలలో ఆషికా రంగనాథ్ కూడా కనిపిస్తుంది.

తెలుగులో నిన్నమొన్నటి వరకూ అటు పూజ హెగ్డే... రష్మిక... కీర్తి సురేశ్ హవా కొనసాగుతూ ఉండగా, ఇటు కృతి శెట్టి... శ్రీలీల తమ దూకుడు చూపుతూ వచ్చారు. ఈ రెండు వైపుల నుంచి అనుకోకుండానే ఒక చిన్నపాటి గ్యాప్ వచ్చింది. ఈ గ్యాపులోనే ఆషికా రంగనాథ్ పరిచయమైంది. 'అమిగోస్' సినిమాతో అడుగుపెట్టిన ఆషికా, ఆ తరువాత 'నా సామిరంగ'లోను అలరించింది. నిజం చెప్పాలంటే 'నా సామిరంగ' సినిమాకి ఆమె గ్లామర్ ప్రధానమైన ఆకర్షణగా నిలిచింది.ఆషికా రంగనాథ్... నాజూకుదనానికి కేరాఫ్ అడ్రెస్ గా కనిపిస్తుంది. చక్కని కనుముక్కుతీరుతో తాజా చందమామలా అనిపిస్తుంది. దివ్యభారతి తరువాత ఆ స్థాయి ఆకర్షణ కలిగిన బ్యూటీగా మార్కులు కొట్టేసింది. చీరకట్టులోను... మోడ్రన్ డ్రెస్ లలోను ఆమెకి వంకబెట్టాల్సిన అవసరం లేదనేది యూత్ టాక్. అలాంటి ఈ ముద్దుగుమ్మ కెరియర్ ఆరంభంలోనే సీనియర్ స్టార్ జోడీగా చేయడం వలన, ఆమె యంగ్ హీరోల సరసన చేసే ఛాన్స్ పోగొట్టుకుందనే విమర్శలు కూడా వినిపించాయి. సీనియర్ స్టార్స్ సరసన మెరిసినా, ఆమె టాలీవుడ్ లో బిజీ కావడం ఖాయమనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసినవారూ ఉన్నారు. కారణమేదైనా ఆశించిన స్థాయిలో ఆషికా దూసుకెళ్లడం లేదనే చెప్పాలి. ప్రస్తుతం తెలుగులో 'విశ్వంభర' చేస్తున్నా అది ప్రధాన కథానాయిక పాత్ర కాదు. ఇక తమిళంలో సిద్ధార్థ్ జోడీగా చేసిన 'మిస్ యూ' ఈ నెల 29న విడుదల కానుంది. కార్తీ సరసన చేస్తున్న 'సర్దార్ 2' సెట్స్ పై ఉంది.



# ఇండియన్ రేసింగ్ ఈవెంట్ లో నాగచైతన్య జట్టుకు టైటిల్

హైదరాబాద్ బ్లాక్‌బర్డ్స్ రేసర్ అఖిల్ ఆలీఖాన్ .. కోయంబత్తూర్‌లో ఆదివారం జరిగిన డామినెంట్ షోలో సత్తా చాటాడు. సినీ హీరో అక్కినేని నాగచైతన్యకు చెందిన హైదరాబాద్ బ్లాక్‌బర్డ్స్ ఎఫ్ 4 రేస్ టైటిల్ గెలుచుకుంది. నాగ చైతన్య హైదరాబాద్ బ్లాక్‌బర్డ్స్ ఫ్రాంచైజీ యజమానిగా ఉన్నారు. రేసర్ అఖిల్ ఆలీఖాన్ అద్భుత ప్రదర్శన కనబర్చడంతో ఛాంపియన్ షిప్‌ను కైవసం చేసుకున్నాడు. గోవా ఏసెస్ జేఏ రేసింగ్‌లో రౌల్ హైమాన్, గాబ్రియేలా జిల్కోవాను అఖిల్ ఆలీఖాన్ ఓడించడంతో ఇండియన్ రేసింగ్ లీగ్ ఛాంపియన్ షిప్ గెలుపొందాడు. బెంగళూరుకు చెందిన రుహాన్ అల్వా (శాచి రార్ రాయల్ బెంగాల్ టైగర్స్) ఎఫ్ఐఏ %-% సర్టిఫైడ్ ఫార్ములా 4 ఇండియన్ ఛాంపియన్ షిప్‌లో గ్రాండ్ డబుల్‌ను సాధించినప్పటికీ .. హైదరాబాద్ బ్లాక్‌బర్డ్స్ జట్టు యువకుడు



అఖిల్ ఆలీఖాన్‌ను ఓడించలేకపోయాడు. దీంతో ఆల్వా ఛాంపియన్ షిప్‌లో రెండో స్థానంలో నిలిచాడు.

# పంజాబ్ సింగర్ దిల్జిత్ సింగ్‌పై తెలంగాణలో కేసు నమోదు

పంజాబ్ సింగర్ దిల్జిత్ సింగ్‌పై తెలంగాణలో పోలీసులు కేసు నమోదు చేశారు. నిబంధనలు ఉల్లంఘించారంటూ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్(ఆర్జీఐ) పోలీసులు ఈ కేసును నమోదు చేశారు. మూడు రోజుల క్రితం (15వ తేదీన) శంషాబాద్ నోవాటెల్ వద్ద దిల్జిత్ సింగ్ కాన్సెర్ట్ షోలో పాటలు పాడారు.ఈ షో నిర్వహణకు ముందే రంగారెడ్డి జిల్లా పోలీసులు దిల్జిత్ సింగ్‌కు నోటీసులు ఇచ్చారు. డ్రగ్స్ మద్యం, హింసను ప్రోత్సహించేలా ఈ షో ఉండకూడదని ఈ నోటీసుల్లో పేర్కొన్నారు. దిల్జిత్ సింగ్ గత అక్టోబర్‌లో ఢిల్లీలోని జేఎన్‌యూలో నిర్వహించిన కాన్సర్ట్ షోలో డ్రగ్స్, మద్యం, హింసను ప్రేరేపించేలా పాటలు పాడారంటూ చండీగఢ్‌కు చెందిన ప్రొఫెసర్ ఒకరు ఫిర్యాదు చేశారు. దీంతో అధికారులు నోటీసులు జారీ చేశారు.గత శనివారం నిర్వహించిన మ్యూజిక్ కాన్సర్ట్ షోకు సంబంధించిన వీడియో క్లిప్పింగ్స్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. తాను పాడిన లెమొనేడ్ పాటలో "తైను తేరీ కోక్ చ పంసంద్ ఆ లెమొనేడ్" అని పాడారు. ఒరిజినల్‌గా కోక్ స్థానంలో దారు అంటే మద్యం అనే పదం ఉండాలి. ఇక మరో పాట ఫైవ్ స్టార్‌లో కూడా లిరిక్స్ మార్చి పాడారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613